# నిజం చెప్పుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | సోమవారం | 27-10-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:264 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## మీకు అధికారం కావాలేమో

వైసీపీ మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ఇటీవల చేసిన 3.0 వ్యాఖ్యలపై బీజేపీ సీనియర్ నేత, ఏపీ మంత్రి సత్యకుమార్ యాదవ్ తీవ్రంగా స్పందించారు. కేతిరెడ్డికి ఆయన సీరియస్ హెచ్చరిక జారీ చేశారు. కూటమి కార్యకర్తలకు హాని కలిగించే ప్రయత్నాలు చేస్తే సహించేది లేదని స్పష్టం చేశారు.కూటమి కార్యకర్తలకు గుండు సూది గుచ్చాలని చూసినా గునపాలు దిగుతాయని సత్యకుమార్ హెచ్చరించారు. ప్రస్తుతానికి మౌనంగా ఉన్నామని,




## శంషాబాద్ ఎయిర్ పోర్టులో గంజాయి పట్టివేత

- రూ.4.15 కోట్ల విలువైన ,4.15 కిలోల హైడ్రోపోనిక్ గంజాయి స్వాధీనం

**హైదరాబాద్,అక్టోబర్26,(నిజం చెపుతాం)**



శంషాబాద్ ఎయిర్ పోర్టులో గంజాయిని డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ శనివారం స్వాధీనం చేసుకుంది. డీఆర్ఐ అధికారులు బ్యాంకాక్ నుండి హైదరాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి వస్తున్న ఒక ప్రయాణీకురాలిని తనిఖీ చేశారు. ఆమె సామానులో ముద్ద రూపంలో ఆకుపచ్చ రంగు పదార్థం ఉన్న ప్యాకెట్లు దొరికాయి.

## కడప జిల్లాలో కలకలం

- వృద్ధ జంట హత్య
- రోకలి బండతో తలలు పగలగొట్టిన దుండగులు

**అక్టోబర్26, (నిజం చెపుతాం)**



కడప జిల్లా మోరగుడి సమీపంలో వృద్ధ జంటను గుర్తుతెలియని వ్యక్తులు దారుణంగా హతమార్చారు. రోకలి బండతో తలలు పగలగొట్టి చంపడం స్థానికంగా కలకలం రేపింది. పోలీసులు, బాధిత కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం.. నాగప్ప(60), ఓబులమ్మ దంపతులకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు.



# సమాజంలో ప్రతి వర్గానికి కాంగ్రెస్ ద్రోహం



- జూబ్లీహిల్స్‌లోని ఓటర్లు రెండు పాలనలను పోల్చిన తర్వాత మాత్రమే తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి
- తెలంగాణను బుల్డోజర్ మనస్తత్వంతో నడుపుతోంది
- రేవంత్ రెడ్డి ప్రభుత్వం పాలన నుండి సామాజిక న్యాయం వరకు ప్రతి రంగంలో విఫలం
- ఒక్క మైనారిటీ ప్రతినిధి కూడా లేని తొలి కాంగ్రెస్ ప్రభుత్వం ఇది
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**హైదరాబాద్,అక్టోబర్26,(నిజం చెపుతాం)**

తెంగాణలో రాబోయే జూబ్లీహిల్స్ నియోజకవర్గ అసెంబ్లీ ఉపఎన్నిక నేపథ్యంలో ప్రధాన పార్టీలు ప్రచారం జోరుగా చేస్తున్నాయి. అందులో భాగంగానే బీఆర్ఎస్ పార్టీ ఆదివారం రిలయన్స్ జూబ్లీ గేటెడ్ కమ్యూనిటీ అపార్ట్మెంట్ లో నిర్వహించిన సమావేశానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ... జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక 10 ఏళ్ల బీఆర్ఎస్ పురోగతికి, రెండేళ్ల కాంగ్రెస్ మోసానికి మధ్య జరిగినదన్నారు. జూబ్లీహిల్స్‌లోని ఓటర్లు రెండు పాలనలను పోల్చిన తర్వాత మాత్రమే తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



## తెలంగాణకు భారీ వర్ష సూచన

- ఐదు రోజుల పాటు అలర్ట్
- ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 30-40 కి.మీ వేగంతో గాలులు
- లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారుల సూచన

**హైదరాబాద్,అక్టోబర్26,(నిజం చెపుతాం)**

తెలంగాణ రాష్ట్రంలో రాబోయే ఐదు రోజుల పాటు విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 30-40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులతో కూడిన వర్షాలు పడతాయని, కొన్ని చోట్ల భారీ వర్షాలు నమోదయ్యే సూచనలున్నాయని తెలిపింది.



## వెండిపై రుణాలు

- దేశీయ మార్కెట్‌లో వెండి ధర కేజీ రూ.1.70 లక్షల వరకు చేరిన వైనం
- ఇకపై వెండి వస్తువులకు బ్యాంకుల్లో తాకట్టు రుణాలు ఇచ్చే సదుపాయం

**న్యూఢిల్లీ,అక్టోబర్26,(నిజం చెపుతాం)**

బంగారంపై రుణాల మాదిరిగానే ఇకపై వెండిపై కూడా రుణాలు లభించనున్నాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) ఈ మేరకు కీలక నిర్ణయం తీసుకుంది. కొత్త మార్గదర్శకాలు 2026 ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి రానున్నాయి. ఆర్బీఐ తాజా ఆదేశాల ప్రకారం వాణిజ్య బ్యాంకులు, బ్యాంకింగ్‌యేతర ఆర్థిక సంస్థలు (ఎన్‌బీఎఫ్‌సీఎస్) వెండి నగలు, ఆభరణాలు, కాయిన్స్‌ను తనఖా పెట్టుకుని రుణాలు మంజూరు చేయవచ్చు.

## మొంథా తుపాన్.. అప్రమత్తమైన ఏపీ ప్రభుత్వం

- అధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్
- విద్యుత్, టెలికాం, తాగునీటి సరఫరాకు అంతరాయం రానివ్వొద్దని సూచన

**అమరావతి,అక్టోబర్26,(నిజం చెపుతాం)**

ఆంధ్రప్రదేశ్ పై మొంథా తుపాన్ పెను ప్రభావం చూపించే అవకాశం ఉండటంతో కూటమి ప్రభుత్వం అప్రమత్తమైంది. ఈ నెల 27, 28, 29 తేదీల్లో తీరప్రాంత జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు, తీవ్రమైన గాలులు వీస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన విషయం తెలిసిందే. దీంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికార యంత్రాంగంతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు.



## గాజాలో మరో టెన్షన్

- శిథిలాల కింద పేలని బాంబులు
- కూలిన బిల్డింగ్ ల శిథిలాల తొలగింపులో ఆటంకాలు
- కాల్పుల విరమణ తర్వాత ఇప్పటి వరకు 560 బాంబులు గుర్తింపు

**అక్టోబర్26,(నిజం చెపుతాం)**



ఇజ్రాయెల్, హమాస్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన తర్వాత గాజాలో ప్రస్తుతం శాంతి నెలకొంది. కాల్పుల మోతలు ఆగిపోయాయి. బాంబు దాడులు నిలిచిపోయాయి. యుద్ధ సమయంలో ప్రాణభయంతో వలస వెళ్లిపోయిన పాలస్తీనియన్లు గాజాకు తిరిగివస్తున్నారు.

## మావోయిస్టు అగ్రనేత హిడ్మా లొంగుబాటుకు రంగం సిద్ధం?

తెలంగాణలో లొంగిపోయే అవకాశం ఉందని నిఘా వర్గాల అంచనా

- హిడ్మా లొంగుబాటు వార్తలను ఖండించిన ఛత్తీస్‌గఢ్ పోలీసులు
- అనుచరులతో కలిసి హిడ్మా ఆయుధాలు అప్పగించే అవకాశం



**న్యూఢిల్లీ,అక్టోబర్26,(నిజం చెపుతాం)**


మావోయిస్టు పార్టీ అగ్ర నాయకుడు, దండకారణ్యం స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శి మడావి హిడ్మా అలియాస్ సంతోష్ లొంగిపోతారనే ప్రచారం జోరుగా సాగుతోంది. తన అనుచరులతో కలిసి తెలంగాణ పోలీసుల ఎదుట హిడ్మా ఆయుధాలు అప్పగించే అవకాశాలున్నాయని రాష్ట్ర నిఘా వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఈ ప్రచారాన్ని ఛత్తీస్‌గఢ్ పోలీసులు తోసిపుచ్చుతున్నప్పటికీ, తెలంగాణ ఇంటెలిజెన్స్ వర్గాలు మాత్రం ఈ విషయాన్ని తేలిగ్గా తీసుకోవడం లేదు.పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ (పీఎల్‌జీఏ) ప్లాటూన్-1 కమాండర్‌గా, కేంద్ర కమిటీ సభ్యుడిగా ఉన్న హిడ్మా.. గెరిల్లా దాడుల వ్యూహరచనలో అత్యంత నిపుణుడిగా పేరుగాంచాడు.



## జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్‌కు బీసీ సంఘాల మద్దతు

నవీన్‌ను 'రౌడీ షీటర్' అన్న కేసీఆర్ వ్యాఖ్యలను ఖండించిన జాజుల శ్రీనివాస్ గౌడ్

జూబ్లీహిల్స్ శాసనసభ నియోజకవర్గ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు బీసీ సంఘాలు తమ సంపూర్ణ మద్దతును ప్రకటించాయి. ఉన్నత విద్యావంతుడైన బహుజన బిడ్డపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ 'రౌడీ షీటర్' అని ముద్ర వేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.



## మద్యం టెండర్లపై హైకోర్టు తీర్పు రిజర్వ్

లాటరీ ప్రక్రియపై స్టే ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరణ

**హైదరాబాద్,అక్టోబర్26,(నిజం చెపుతాం)**

తెలంగాణలో మద్యం దుకాణాల లైసెన్స్‌ల దరఖాస్తు గడువు పెంపుపై దాఖలైన పిటిషన్‌పై హైకోర్టు తన తీర్పును రిజర్వు చేసింది. అయితే, లాటరీ ప్రక్రియపై స్టే ఇచ్చేందుకు నిరాకరించిన ధర్మాసనం, గడువు పొడిగించాక అంటే ఈనెల 19 నుంచి 23 మధ్య వచ్చిన దరఖాస్తుల భవిష్యత్తు మాత్రం తుది తీర్పునకు లోబడి ఉంటుందని స్పష్టం చేసింది.మద్యం దుకాణాల దరఖాస్తుల స్వీకరణ గడువును ఈనెల 18 నుంచి 23వ తేదీ వరకు పెంచుతూ ఎక్సైజ్‌శాఖ కమిషనర్ జారీ చేసిన మెమోను సవాల్ చేస్తూ పలువురు దరఖాస్తుదారులు హైకోర్టును ఆశ్రయించారు



## బాపట్ల రైల్వే స్టేషన్‌లో 21 కేజీల గంజాయి పట్టివేత

- పూరి - తిరుపతి ట్రైన్ లో అక్రమంగా గంజాయి తరలింపు
- బాపట్ల రైల్వే స్టేషన్‌లో తనిఖీలు చేసిన ఈగల్, ఆర్పీఎఫ్ సిబ్బంది
- ఒడిశాకు చెందిన ప్రకాశ్‌ను అదుపులోకి తీసుకున్న పోలీసులు

**అక్టోబర్26,(నిజం చెపుతాం)**

ట్రైన్‌లో అక్రమంగా తరలిస్తున్న గంజాయిని పోలీసులు బాపట్ల రైల్వే స్టేషన్‌లో పట్టుకున్నారు. పూరి %-% తిరుపతి రైలులో అక్రమంగా గంజాయిని తరలిస్తున్నారన్నట్లు సమాచారం అందుకున్న పోలీసులు, బాపట్ల రైల్వే స్టేషన్ వద్ద ఈగల్, ఆర్‌పీఎఫ్ టీమ్‌లు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో 21 కేజీల గంజాయి పట్టుబడింది.

# గౌడ సంఘంకార్తిక దీపోత్సవం కార్యక్రమం

హుజూర్ నగర్ అక్టోబర్ 25 నిజం చెపుతాం న్యూస్ గౌడ ఆధ్వర్యంలో ఆదివారం నాడు శ్రీశ్రీశ్రీ కంఠమహేశ్వర స్వామి సురమాంబ తల్లి దేవాలయంలో జై గౌడ ఉద్యమం జిల్లా ఉపాధ్యక్షులు కేశగాని నాగేశ్వరావు గౌడ్ ఆధ్వర్యంలో కార్తీక మాసం సందర్భంగా ఈరోజు కార్తీ దీపోత్సవం శ్రీశ్రీ కంఠమహేశ్వర స్వామి దేవాలయంలో హుజుర్ నగర్ పెద్ద గౌడ్లచే నిర్వహించబడింది. పెద్ద గౌడ్స్ తండు ఉపేందర్ గౌడ్, ఆయిల ప్రభాకర్ గౌడ్, సోమగాని భాస్కర్ గౌడ్, పోలీస్ సంఘం జిల్లా అధ్యక్షులు బెల్లంకొండ రామచంద్ర గౌడ్, ఎక్స్ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, కల్లుగీత కార్మిక అధ్యక్షులు వల్లపు దాసు కృష్ణ గౌడ్, జై గౌడ సంఘం నాయకులు నరసింహా గౌడ్ కొండ హరీష్ గౌడ్, సోమగాని వీరన్న గౌడయరగని శ్రీనివాస్ గౌడ్,బత్తిని మల్లయ్య గౌడ్ యరగని గురువయ్య గౌడ్ కుక్కడపు



రామకృష్ణ గౌడ్ పుల్లెంల విజయ్ గౌడ్,బాల బోయిన సత్యనారాయణ గౌడ్, పుట్ట గోవింద గౌడ్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రక్త దానం ప్రాణ దానంతో సమానం

**- బీజేపీ మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ ఏనుగు సుదర్శన్ రెడ్డి**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 26 నిజం చెపుతాం ఘట్కేసర్ మున్సిపాలిటీ లోని సెయింట్ ఆంటోనీస్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన రక్త దాన శిబిరానికి ముఖ్య అతిథిగా హాజరైన సుదర్శన్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజానికి తోడ్పాటుగా దానం చేయడం మంచి లక్షణమని



అటువంటి దానాల్లో ప్రాణాలు కాపాడేంత శక్తివంతమైన రక్త దానం అంత్యంత శక్తివంతమైనది అని అనేక సంవత్సరాలుగా సమాజానికి తోడ్పాటు అందించేలా ముందుకు సాగుతున్న ఆంటోనీస్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం అని కొనియాడారు ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ జాంగిర్ పెద్దలు యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# కేసీఆర్ చేసిన అభివృద్ధితో మాగంటి సునీతమ్మ గెలుపు కాయం

**- ప్రచారంలో పాల్గొన్న బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు బన్నాల**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 26 నిజం చెపుతాంజూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గోపినాథ్ గెలుపు కొరకు బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ సోమాజిగూడ డివిజన్లో ఎల్లారెడ్డిగూడ 294,295,296 పోలింగ్ భూత్ లో ఇంట్టింటి ప్రచారం చేశారు.ఈ సందర్భంగా బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ హైదరాబాద్ నగరంలో కెసిఆర్ చేసిన అభివృద్ధిని చూసి జూబ్లీ హిల్స్ ప్రజలు బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి మాగంటి సునీతమ్మను గెలిపించాలని ఓటర్లను కోరుతూ ఇంటింటి ఓట్ల వెరిఫికేషన్ చేయడం జరిగింది . ఈ



ప్రచారంలో భూత్ ఇంచార్జిలు ఎదుల కొండల్ రెడ్డి, మాస శేఖర్, చేర్యాల శ్రీనివాస్, కోకొండ జగన్, శ్యాం, బంటి, స్థానిక నాయకులు బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బి ఆర్ ఎస్ నాయకులు తిరుమలరావు ప్రథమ వర్ధంతి

**- నివాళులర్పించిన బి ఆర్ ఎస్ సీనియర్ రాష్ట్ర నాయకులు సాయి జన్ శేకర్**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 26 నిజం చెపుతాం బి ఆర్ ఎస్ పార్టీ దివంగత యువ నేత తిరుమల్ రావు ప్రథమ వర్ధంతి కార్యక్రమం ఆదివారం వి ఎస్ టీ కాలనీలోని వారి నివాసంలో జరిగింది ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ పాల్గొని తిరుమల్ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా సాయి జెన్ శేఖర్ మాట్లాడుతూ తిరుమల్ పార్టీకి ఎంతగానో సేవ చేశారని ఇప్పుడు తిరుమల్ లేని లోటు వారి కుటుంబానికే కాకుండా పార్టీకి కూడా తీరని లోటని తెలియజేశారు ఈ కార్యక్రమంలో తిరుమల్




అన్న వాసు కట్ట బుచ్చన్న గౌడ్ చంద్రశేఖర్ సాయి తదితరులు పాల్గొన్నారు

# పరమేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**- మిత్ర బృందం**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 26 నిజం చెపుతాంఉప్పల్ నియోజకవర్గ%శీ% కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మందమల పరమేశ్వర్ రెడ్డి జన్మదిన సందర్భంగా శనివారం ఉప్పల్లో జరిగిన జన్మదిన వేడుకలలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కే జగదీశ్వర్ రెడ్డి కాసిం నాగరాజు కిషోర్ మల్లేష్ చోటు శ్రీను గోవర్ధన్ రెడ్డి యాదవులు పాల్గొని మందముల పరమేశ్వర్ రెడ్డిని శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు




# ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 127వ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించిన

నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ ఈ రోజు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి 127వ "మన్ కీ బాత్" కార్యక్రమాన్ని పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ఆసక్తిగా వీక్షించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ"ప్రధానమంత్రి ఈ రోజు 'మన్ కీ బాత్' కార్యక్రమంలో దేశ అభివృద్ధి దిశగాలిలిప్రెస్ నోట్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 127వ "మన్ కీ బాత్" కార్యక్రమాన్ని వీక్షించిన నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ ఈ రోజు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి 127వ "మన్ కీ బాత్" కార్యక్రమాన్ని పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ఆసక్తిగా వీక్షించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ.మాట్లాడుతు "ప్రధానమంత్రి ఈ రోజు 'మన్ కీ బాత్' కార్యక్రమంలో దేశ అభివృద్ధి దిశగా తీసుకుంటున్న ప్రగతిశీల నిర్ణయాలను ప్రజలకు వివరించారు.ఐదు సంవత్సరాల తర్వాత భారత్%-%చైనా మధ్య విమాన సేవలు పునరుద్ధరించడం వాణిజ్యం,పర్యాటకం ప్రజల మధ్య సంబంధాలకు కొత్త



ఊపునిస్తుంది.ఇది ప్రపంచానికి భారత ఆర్థిక శక్తి, దౌత్య సమతుల్యతను చూపించే ఒక చిహ్నం అని పేర్కొన్నారు.సర్దార్ వల్లభభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా ఆయన సేవలను స్మరించడం ప్రతి భారతీయుడికి గర్వకారణం.పటేల్ నిర్మించిన ఐక్యత పునాదులు నేటి అభివృద్ధి భారతానికి బలమైన స్థంభాలుగా నిలిచాయి.రన్ ఫర్ యూనిటీ' ద్వారా ఐక్యత, సమైక్యత,జాతీయతా భావం మరింత బలపడుతుందని నమ్ముతున్నానుఛత్తీస్గఢ్లోని 'గార్బేజ్ కేఫ్ల' వంటి వినూత్న పథకాలను మనం కూడా మన నగరాల్లోప్రోత్సహించాలి.'ఆపరేషన్ సింధూరం' ద్వారా మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో శాంతి,అభివృద్ధి వాతావరణం నెలకొన్నదని ప్రధానిపేర్కొనడం ఎంతో గర్వకారణం.ప్రధాని గారి ప్రతి 'మన్ కీ బాత్' దేశ ప్రజల్లో జాతీయతా భావం,సేవా స్ఫూర్తి,పర్యావరణ చైతన్యాన్నిపెంపొందిస్తోంది.ఆయన ఆలోచనలు సమాజంలో సానుకూల మార్పుకు దారి చూపుతున్నాయి.ప్రజలు ఆయన చెప్పిన 'స్వదేశీ','ఐక్యత','సేవ' అనే మూడు సూత్రాలను మన జీవన విధానంలో భాగం చేసుకోవాలి.

# బీజేపీ ఆధ్వర్యంలో జన్నారం మండల కేంద్రంలో భారీ ర్యాలీ !!

**- ముఖ్య అతిథులుగా పాల్గొన్న బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి రఘునాథ్,సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు,నిర్మల్ జిల్లా అధ్యక్షులు రితీష్ రాథోడ్**

జన్నారం,అక్టోబర్ 26,(నిజం చెపుతాం న్యూస్)జన్నారం మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మొదటిసారిగా రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా జన్నారం మండల కేంద్రానికి విచ్చేసిన ఎర్రబెల్లి రఘునాథ్ కి బీజేపీ నాయకులు ఘన స్వాగతం పలికారు.జన్నారంలోని పొనకల్ బస్టాండ్ పరిధి నుంచి జ్యోతి గార్డెన్ వరకు భారీ ర్యాలీగా వెళ్లారు.అనంతరం జ్యోతి గార్డెన్లో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ యొక్క సమావేశానికి ముఖ్య అతిథులుగా సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ మరియు నిర్మల్ జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్,మంచిర్యాల మండల అధ్యక్షులు వెంకటేష్ గౌడ్,సీనియర్ నాయకులు ముకేష్ గౌడ్ హాజరవడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమాన్ని ఉద్దేశించి పెద్దలు మాట్లాడుతూ కుటుంబ పాలన అలాగే మన రాష్ట్రంలో ఉన్న పార్టీలు కూడా ఇప్పుడు ఏదైతే ఉందో కుటుంబం ఎవరైతే భారతీయ జనతా పార్టీ కోసం జెండా మోసిన కార్యకర్తకు తప్పకుండా న్యాయం జరుగుతుంది. భాజపా రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ ఎంతో ఉన్నత స్థితిలో ఉండి అమెరికాలో మంచి జీవితం గడుపుతున్న తరుణంలో ఆయన అన్ని వదిలేసి నేను నా పుట్టిన దేశం కోసం నేను ఏదైనా సేవ చేయాలి,నేను ఇక్కడ ఉంటే నా ఒక్కడినే నేను సంపాదించుకొని నా భార్య పిల్లలు నా కుటుంబం హాయిగా ఉంటది కానీ నన్ను ఇప్పుడు కన్నా నా మాతృ భూమికి నా వంతుగా కృషి చేయాలని అక్కడ లక్షలాది రూపాయలు ఆయన ఉద్యోగాన్ని వదిలేసి మంచిర్యాలకు వచ్చేసి కష్టపడి ఈ యొక్క స్థానానికి వచ్చారంటే ఆయన ఎంత కష్టపడ్డాడో మనందరం అర్థం చేసుకోవాలి.2000 ఓట్లు మూడువేల ఓట్ల నుంచి మొదలైన ప్రస్థానం ముందు మనం చూస్తే 60 వేల దాకా పోయింది.అంటే వారి కృషి ఎంత ఉందో చూసుకోవాలి రఘునాథ్ ఈరోజు భారతీయ జనతా పార్టీకి ఓటర్లు చాలా అనుకూలంగా ఉన్నారు.కానీ మనం ఆ ఓటర్లను మలుచుకునే విధానం మన పైన ఉంది.రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి రఘునాథ్ మాట్లాడుతూ...ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోనే నంబర్ వన్ లీడర్ గా ఉన్న మన ప్రియతమ నాయకులు రమేష్ రాథోడ్ గత సంవత్సరము వారు చనిపోయిన విషయం మనకు అందరికీ తెలుసు ముందు రమేష్ రాథోడ్ ఆత్మకు శాంతి చేకూర్చాలని కోరుతూ ఈ ప్రాంతంలో ఎప్పుడు వచ్చినా కూడా జన్నారం మంచిర్యాల జిల్లాలోనే ఉండే



మొన్నటివరకు సంస్థాగతంగా కూడా మంచిర్యాల జిల్లాలోనే ఉండే మేము ఈ ప్రాంతంలో ఎప్పుడు వచ్చినా జన్నారం వస్తున్నాం అంటే మొట్టమొదట ఫోన్ చేసేదే రమేష్ రాథోడ్ ఫోన్ చేసి రమేష్ అన్న జన్నారంకు వస్తున్నము అని ఆయన్ని స్మరించుకున్నారు.దాదాపు ఒక మూడు సంవత్సరాలు వారితోటి కలిసి అనేక కార్యక్రమాల్లో ఈ జన్నారం ప్రాంతంలో పాల్గొంటుంటే వారిని గుర్తుతెచ్చుకుంటాంసిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ మాట్లాడుతూ...కార్యక్రమాలన్నీ వదిలేసి పెద్ద ఎత్తున భారతీయ జనతా పార్టీ సమావేశానికి హాజరైన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు.రెండు మూడు రోజుల క్రితం సెక్రెటరీ ఫైనల్ డిపార్ట్మెంట్ పని ఉంటే లిఫ్ట్ వెళ్తా ఉంటే ఒక కాంగ్రెస్ ఎమ్మెల్యే మాట్లాడుతూ మీ నియోజకవర్గ అభివృద్ధి ఎలా ఉంది అని అడిగితే మేము ఎమ్మెల్యేగా ఎందుకు గెలిచామా మాకు గ్రాఫ్ పోయినా బాగుండు అని ఆలోచనలో ఉన్నామని వారన్నారని ఆయన తెలిపారు.రాబోయే స్థానిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరు పోటీ చేయాలని కొంతమంది ఇబ్బంది అవుతుంది పోటీ చేయడానికి వెనుక ముందు ఆలోచిస్తుంటారు.కానీ మీరు నాయకులుగా ఎదగడానికి ఒక మంచి స్థానం ఏర్పాటు అవుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జన్నారం మండల అధ్యక్షులు మధుసూదన్ రావు,జిల్లా నాయకులు కొంతం శంకరయ్య,మండల ప్రధాన కార్యదర్శిలు రమేష్ గౌడ్,జగన్,దేవేందర్,రాష్ట్ర నాయకులు పవన్,ఎస్టి మోర్చా జిల్లా అధ్యక్షులు బద్రి నాయక్,ఎస్టి మోర్చా మండల అధ్యక్షులు బోడ తిరుపతి, ప్రధాన కార్యదర్శి ప్రహ్లాద్, బీజేవైఎం మండల అధ్యక్షులు రమేష్,కడెం,దస్తురాబాద్,ఖానాపూర్,ఖానాపూర్ రూరల్ ఆయా మండలాల అధ్యక్షులు జన్నారం మండల బిజెపి కార్యకర్తలు మండల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పరామర్శించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

నేరడిగొండ అక్టోబర్ 26(నిజం న్యూస్, ప్రతినిధి): ఈ రోజు నేరడిగొండ మండలంలోని కుంటాల గ్రామానికి చెందిన జాదవ్ సంతోష్ అమ్మగారు ఇటీవలే స్వర్గీయులైరూ విషయం తెలుసుకున్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ వీరితో పాటు మండల నాయకులు నేరడిగొండ మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, డాక్టర్ జహీర్, రాథోడ్ సురేందర్, మరియు కార్యకర్తలు అభిమానులు తదితరులు ఉన్నారు.



# పలు కుటుంబాలను పరామర్శించిన భూక్య జాన్సన్ నాయక్

జన్నారం,అక్టోబర్ 26,(నిజం చెపుతాం న్యూస్)

కడెం మండలం కన్నపూర్ గ్రామానికి చెందిన నవీన్ యాదవ్ ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మరణించగా విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్య జాన్సన్ నాయక్ నవీన్ భౌతికకాయాన్ని సందర్శించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు.మరియు ఖానాపూర్ మండలం గోసంపల్లి బీఆర్ఎస్ పార్టీ గ్రామ మాజీ అధ్యక్షులు పార్టీ సీనియర్ నాయకులు కొండేరి చందు ఇటీవల స్వర్గస్థులవ్వగా విషయం తెలుసుకున్న భూక్య జాన్సన్ నాయక్ ఈరోజు గోసంపల్లి లోని వారి నివాసానికి వెళ్లి చందు మృతిపై తన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తపరిచి వారిని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు,తాజా మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివి

తలమడుగు అక్టోబర్ 26 ( నిజం చెపుతాం ప్రతినిధి ) : విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన పోలీసుల త్యాగాలు చిరస్మరణీయమనిఆదిలాబాద్ రూరల్ సీఐ ఫణిధర్ అన్నారు ఆదివారం తలమడుగు మండల పోలీసు కార్యాలయంలో పోలీసు అమరవీరుల దినోత్సవన్ని పురస్కరించుకొని సీఐ ఫణిధర్ ఎస్సై రాధికా యువత తో కలసి మండల కేంద్రం నుండి సుంకిడి గ్రామం వరకు భారీ సైకిల్ ర్యాలీ నిర్వహించారు భారత్–చైనా సరిహద్దుల్లోని అక్సారు చిన్ వద్ద 1959 అక్టోబర్ 21న పంజాబ్ డిఎస్పి కరమ్సింగ్ నేతృత్వంలోని సిఆర్పిఎఫ్ బృందం గస్తీ కాస్తుండగా సియాచిన్ ఆక్రమణకు చైనా దాడులకు దిగిందన్నారు వీరిని ఎదుర్కొంటూ చేసిన పోరాటంలో 10 మంది సిఆర్పిఎఫ్ పోలీసులు అమరులయ్యారన్నారు. వారి సేవలను స్మరిస్తూ అప్పటి నుంచి ఏటా అక్టోబర్ 21న పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవంగా నిర్వహిస్తున్నారని తెలిపారు ప్రతి కుటుంబంలో ఏ




సమస్య వచ్చినా పోలీసులు గుర్తుకు వస్తారని వారిని గౌరవించాల్సిన అవసరం ఉందని ఫ్రెండ్లీ పోలీసింగ్ వ్యవస్థ లో భాగంగా ప్రతి గ్రామం లో గ్రామ పోలీస్ అధికారి ఏర్పాటు చేసి గ్రామాల్లో శాంతి భద్రత ను కాపాడడం జరుగుతుంది అన్నారు ఈ కార్యక్రమం లో పోలీస్ అధికారులు యువత తదితరులు పాల్గొన్నారు

# శ్రీ గోదా శ్రీ కృష్ణ నూతన మందిర ప్రతిష్ట మహాకుంబ సాంప్రోక్షణ శుభ ప్రారంభోత్సవంలో పాల్గొన్న భూక్యా జాన్సన్ నాయక్

జన్నారం,అక్టోబర్ 26,(నిజం చెపుతాం న్యూస్)ఖానాపూర్ పట్టణంలోని విద్యానగర్ లో ఈరోజు నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి వారి ప్రత్యక్ష పర్యవేక్షణ లో నిర్వహించిన నూతన మందిర ప్రతిష్ఠ మహాకుంబ సంప్రోక్షణ శుభ ప్రారంభోత్సవానికి బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ హాజరై శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి ఆశీస్సులు అందుకున్నారు.వారి వెంట బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు మాజీ ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ గోదా శ్రీ కృష్ణ నూతన మందిర ప్రతిష్ట మహాకుంబ సాంప్రోక్షణ శుభ ప్రారంభోత్సవంలో పాల్గొన్న భూక్యా జాన్సన్ నాయక్



జన్నారం,అక్టోబర్ 26,(నిజం చెపుతాం న్యూస్)ఖానాపూర్ పట్టణంలోని విద్యానగర్ లో ఈరోజు నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి వారి ప్రత్యక్ష పర్యవేక్షణ లో నిర్వహించిన నూతన మందిర ప్రతిష్ట మహాకుంబ సంప్రోక్షణ శుభ ప్రారంభోత్సవానికి బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ హాజరై శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి ఆశీస్సులు అందుకున్నారు.వారి వెంట బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు మాజీ ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 21 మంది మావోయిస్టులు.. లొంగుబాటు



చర్ల అక్టోబర్ 26 (నిజం చెపుతాం) జనజీవన స్రవంతిలో కలిసేందుకు మావోయిస్టుల లొంగుబాటు బాటబట్టారు. చతీష్ గడ్ రాష్ట్రంలో ని కాంకేర్ జిల్లాలోని తడోకి పోలీస్ స్టేషన్ ప్రాంతం సూటేదాన్సా గ్రామంలో 21 మంది మావోయిస్టులు లొంగిపోయారు ఆదివారం భద్రతాబలగాలకు మావోయిస్టు పార్టీ కున్వేమరి ఏరియా కమిటీ కి చెందిన మావోయిస్టులు తమ ఆయుధాలతో సహా లొంగిపోయారు ఏరియా కమిటీ నేత ముకేశ్ నాయకత్వంలో నలుగురు డివిజనల్ కమిటీ మెంబర్ తో 21 మంది లొంగిపోయారు వీరిలో 13 మంది మహిళలు 8 మంది పురుషులు ఉన్నారు లొంగిపోయిన మావోయిస్టులను గట్టి భద్రత నడుమ అంటర్ గడ్ కు తరలించనున్నారు లొంగిపోయిన మావోయిస్టులలో ఎక్కువ మంది రామ్ దేర్ దళం తో సంబంధ ఉంది కొన్ని రోజుల క్రితం రాందేవ్ దళం నుండి 50 మంది మావోయిస్టులు లొంగిపోయిన ది తెలిసిందే పెద్ద ఎత్తున మావోయిస్టు లొంగుబాటుతో భద్రతా బలగాలు అభి వర్ణిస్తున్నాయి.

# నవంబర్ 23 న లిమ్కా బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ టోర్నమెంట్ - విజన్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ

సోమాజిగూడ, అక్టోబర్ 26(నిజం చెప్తాం): ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ప్రఖ్యాతి గాంచిన లిమ్కా బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ టోర్నమెంట్ ను నవంబర్ 23న సరూర్ నగర ఇండోర్ స్టేడియంలో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు విజన్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఫౌండర్ విఠల్ తెలిపారు. ఈ మేరకు ఆదివారం బంజారాహిల్స్ లోని తమ సంస్థ కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ముఖ్య అతిథి టైక్వాండో గ్రాండ్ మాస్టర్ జయంత్ రెడ్డి,... లతో కలిసి ఇందుకు సంబంధించిన పోస్టర్, టీ షర్ట్స్ ను విడుదల చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ..లిమ్కా బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ కు ప్రపంచవ్యాప్తంగా ఎంతో గొప్ప పేరు ఉంది అని అన్నారు. ఈ ఈవెంట్ లో ఆరు సంవత్సరాల నుండి 60 సంవత్సరాల వయసు ప్రతి ఒక్కరూ ఈవెంట్లో పాల్గొనవచ్చునని తెలిపారు. 30 నిమిషాలలో ఎక్కువ రౌండ్ హౌస్ కిక్స్ ఎవరు చేస్తారో వారికి ఈ రికార్డు సొంతమవుతుందని తెలిపారు. దేశవ్యాప్తంగా 1000 మంది పార్టిసిపెంట్స్ ఈ ఈవెంట్లో పాల్గొంటారని తెలిపారు. గజేందర్ కుమార్, అబ్దుల్లీ ఖలీల్ ఈ ఈవెంట్ కు న్యాయ నిర్ణయితలుగా వ్యవహరిస్తారని తెలిపారు.




ఇలాంటి ఈవెంట్లు నిర్వహించడం ద్వారా గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ కు విద్యార్థులు చేరువయ్యేందుకు ఈవెంట్లు ఉపయోగపడతాయని మాస్టర్ జయంత్ రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్ ఎం.విఠల్, చీఫ్ గెస్ట్ ఎం. జయంత్ రెడ్డి (29 గిన్నిస్ రికార్డులు కలిగిన వారు), యమగుచి గ్రాండ్ మాస్టర్ ఆర్.కే కృష్ణ, ఒకినావా శిహాన్ శ్రీధర్, కిక్కర్స్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ మెడికల్ ఏజెన్సీ ప్రారంభం

## - ముఖ్యఅతిథిగా హాజరైన కార్పొరేటర్ రజిత పరమేశ్వర్‌రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 26 నిజం చెపుతాం ఉప్పల్‌లోని వెంకటేశ్వర కాలనీలో ఉప్పల్ మెడికల్ ఏజెన్సీ ని కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్‌రెడ్డి ప్రారంభించారు ఉప్పల్ మెడికల్ ఏజెన్సీ ప్రారంభోత్సవానికి ఉప్పల్ కార్పొరేట్ మందుముల రజిత పరమేశ్వర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఉప్పల్లో ఎక్కడా లేని అతిపెద్ద ఏజెన్సీ నీ ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని అలాగే కస్టమర్లకు నాణ్యత అతి తక్కువ ధరలకు అందించాలని యాజమాన్యానికి సూచించారు ఈ కార్యక్రమంలో బిక్కుమల అశోక్ గుప్తా వేణుగోపాల్ శర్మ, బిక్కుమాల రవి గుప్తా రాజేందర్ గుప్తా మల్లారెడ్డి భాస్కర్ రెడ్డి



బికుమాల అంజయ్య శ్రీనివాస్ శర్మ బికుమాల రమేష్ మా శెట్టి రాఘవేంద్ర పాలడుగు సంపత్ బూత్కూర్ రాజు బిక్కుమాల సంతోష్ బచ రాము తీగ గిరిధర్ రంగుల శేఖర్ ఇతర మెడికల్ షాప్ ఓనర్స్ పాల్గొన్నారు.

# శ్రీరామ్ నగర్ లో కార్డెన్ సెర్చ్ ఆపరేషన్

జడ్చర్ల అక్టోబర్ 26, (నిజం చెపుతాం) పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణ ప్రజలఆస్తుల రక్షణ అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేసేందుకే ఈ కార్డెన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించామని ప్రజలు ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని మహబూబ్నగర్ డీఎస్పీ వెంకటేశ్వర్లు అన్నారు. జిల్లా ఎస్పీ డి. జానకి ఆదేశాల మేరకు, డీఎస్పీ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం జడ్చర్ల టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో కమ్యూనిటీ పోలీసింగ్లో భాగంగా శాంతి నగర్, శ్రీరామ్ నగర్ ప్రాంతాల్లో విస్తృతంగా కార్డన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. 150 ఇళ్లను సోదాలు చేసి సరైన పత్రాలు లేని 19 బైకులు స్వాధీనం చేసుకున్నారు. 06 ఆటోలు అనుమానాస్పదంగా ఉండడంతో ధృవీకరణ కోసం పోలీస్ స్టేషన్కు తరలించారు. కాలనీలో నివాసం ఉంటున్న సందేహాస్పద వ్యక్తులపై విచారణ చేపట్టారు. కొన్ని ఇళ్లలో అసాధారణ కదలికలు గమనించి, మౌలిక సమాచారం సేకరించారు. ఈ సందర్భంగా డిఎస్పి వెంకటేశ్వర్లు కాలనీవాసులను ఉద్దేశించి మాట్లాడుతూ.. అక్రమ వాహనాలు, నేర చట్టాలు గుర్తించి నివారించడం, శాంతి భద్రతల పరిరక్షణకు అనుమానాస్పద వ్యక్తుల వివరాలు సేకరించడం, గూండాలు, డ్రగ్స్, మత్తు పదార్థాల సరఫరా వంటి నేరాలపై కట్టుదిట్టమైన నిఘా ఉంచడం, ప్రజల్లో పోలీస్ పై విశ్వాసం పెంపొందించి, భద్రతా వాతావరణం నెలకొల్పడం కార్డెన్ సెర్చ్ ప్రధాన ఉద్దేశం అని అన్నారుప్రజల భద్రత మా మొదటి కర్తవ్యం. కార్డన్ సెర్చ్ ద్వారా అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలను గుర్తించి నేరాలను అరికట్టేందుకు చర్యలు తీసుకుంటామని. ప్రజలు తమ పరిసరాల్లో అనుమానాస్పద కదలికలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి ప్రజలకు సూచించారు. సరైన పత్రాలు లేని






వాహనాలను నడపరాదు. కొత్త అద్దెదారుల వివరాలను స్థానిక పోలీస్ స్టేషన్లో నమోదు చేయాలని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఏదైనా అనుమానాస్పద ఘటనలు గమనించిన వెంటనే 100 నంబర్కు లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. మహబూబ్ నగర్ పోలీసులు ప్రజల భద్రతకు కట్టుబడి శాంతి భద్రతల పరిరక్షణ కోసం ఇటువంటి తనిఖీలు తరచుగా కొనసాగుతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్చర్ల టౌన్ సీఐ కమలాకర్, జడ్చర్ల రూరల్ సీఐ నాగార్జున గౌడ్, ఎస్ఐలు జయప్రసాద్, మల్లేష్, ఖాదర్, చంద్రమోహన్, రాజాపూర్ ఎస్ఐ శివానంద్, పోలీస్ సిబ్బంది తదితర పోలీసులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య స్కూల్ సీజ్-విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుతున్న అధికారులు!

శేరిలింగంపల్లి,అక్టోబర్ 26 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - శేరిలింగంపల్లిలోని శ్రీ చైతన్య స్కూల్‌ను జీహెచ్ఎంసీ అధికారులు అకస్మాత్తుగా సీజ్ చేయడంతో విద్యార్థుల తల్లిదండ్రుల్లో తీవ్ర ఆగ్రహం చెలరేగింది. వారం రోజులుగా పాఠశాల మూసివేయబడటంతో వెయ్యి మందికి పైగా విద్యార్థులు చదువులకు దూరమవుతున్నారు. పరీక్షలు సమీపిస్తున్న సమయంలో స్కూల్‌ను మూసివేయడం పిల్లల భవిష్యత్తుతో ఆటలు ఆడటమే అని తల్లిదండ్రులు మండిపడుతున్నారు. వారి వాదన ప్రకారం ఈ భవనం తొమ్మిది సంవత్సరాలుగా అదే ప్రాంగణంలో పాఠశాలగా నడుస్తోంది. ఇంతకాలం ఎటువంటి అభ్యంతరాలు లేకుండా కొనసాగుతుండగా ఒక్కసారిగా సీజ్ చేయడం వెనుక ఉద్దేశ్యం ఏమిటో అర్థం కావడం లేదని వారు ప్రశ్నిస్తున్నారు. “భవనంలో లోపాలున్నాయని చెప్పి సీజ్ చేస్తే, శేరిలింగంపల్లిలోని 90 శాతం ప్రైవేట్ స్కూల్స్ కూడా మూసివేయాల్సిందే కదా? మరి ఎందుకు ఒక్క శ్రీ చైతన్య స్కూల్‌నే టార్గెట్ చేస్తున్నారు?” అని తల్లిదండ్రులు నిలదీస్తున్నారు. “సర్కిల్ ఉప కమిషనర్ ప్రశాంతి చెప్పాలి ు ఈ నిర్ణయం మీదె అయితే ఆధారం ఏమిటి? లేకపోతే పూర్తి సమాచారం లేకుండానే సంతకం చేశారా? పిల్లల చదువులు ఆగిపోతే బాధ్యత ఎవరిది?” అని వారు







ప్రశ్నించారు. అకాడమిక్ ఇయర్ మధ్యలో స్కూల్‌ను సీజ్ చేయడం పరిపాలనా నిర్లక్ష్యం కాదు, నేరమని తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. “భవనంలో లోపాలు ఉన్నా వేసవి సెలవుల్లో సరిచేయమని సూచించవచ్చు. కానీ ఇప్పుడు ఈ సమయానికి సీజ్ చేయడం వల్ల పిల్లల భవిష్యత్తు రోడ్డుపాలవుతోంది” అని పేర్కొన్నారు. “ఇలా విద్యార్థులపై ప్రభావం చూపే నిర్ణయాలు తీసుకునే అధికారులను క్షమించం. సర్కిల్ ఉప కమిషనర్ ప్రశాంతి వెంటనే జోక్యం చేసుకుని సీజ్ ఆర్డర్‌ను రద్దు చేయాలి. లేకపోతే తల్లిదండ్రులం అందరం ఏకమై పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతాం” అని హెచ్చరించారు. సీజ్ ఆదేశాలను వెంటనే ఉపసంహరించి, తరగతులు తక్షణమే పునఃప్రారంభం అయ్యేలా చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి నిర్ణయాలు తీసుకునే ముందు విద్యార్థుల భవిష్యత్తును ఆలోచించి, తల్లిదండ్రులతో చర్చించి సమయానుకూల పరిష్కారం చూపాలని కోరారు. “ప్రశాంతి, అక్రమ నిర్మాణాలపై చూపే కఠినత్వం విద్యార్థులపై చూపొద్దు. స్కూల్ భవనం కూలిపోలేదు, కానీ మీ నిర్లక్ష్యంతో పిల్లల ఆశలు మాత్రం కూలిపోతున్నాయి. పిల్లల భవిష్యత్తును అధికారుల అజాగ్రత్తకు బలిచేయొద్దు ు వెంటనే చర్య తీసుకోండి!”

# విద్యార్థులకు గురుకుల ఎంట్రన్స్ కు బుక్స్ అందజేత

మాడ్గుల అక్టోబర్ 26( నిజం చెపుతాం):మండల పరిధిలోని కూభ్య తాండ ప్రాథమిక పాఠశాలలో నాలుగవ తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు కేశ నాయక్ మెమోరియల్ ట్రస్ట్ సహకారంతో ఐదవ తరగతిలో గురుకులలో సీటు సాధించేందుకు ఎంట్రన్స్ బుక్స్ శనివారం అందజేసినట్టు ట్రస్ట్ నిర్వాహకులు చెప్పారు.ఈ అవకాశాన్ని విద్యార్థిని విద్యార్థులు వినియోగించుకుని గురుకులాలలో సీటు సాధించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు ఉపాధ్యాయులు స్వప్న,స్వాతి తదితరులు పాల్గొన్నారు.



# గులాబీ జెండా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అండ..

## - రహదారులపై రాస్తారోకో.. కార్యక్రమాలు.. జయప్రదం చేయండి.

## జిల్లా అధ్యక్షులు... రేగా పిలుపు..



చర్ల అక్టోబర్ 26 (నిజం చెపుతాం ) రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు దృష్టిలో ఉం ల మేరకుచుకొని బిఆర్ఎస్ కేంద్ర పార్టీ. జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు పిలుపు మేరకు చర్ల బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ దొడ్డి తాతారావు ఆధ్వర్యంలో ఆదివారం పార్టీ కార్యాలయం వద్ద గులాబీ జెండాను ఎగరవేసారు సందర్బంగా దొడ్డి తాతారావు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో గులాబీ జెండా రెపరెపలాడడం ఖాయమని.,6 గ్యారంటీలతో 420 హామీలతో ప్రజలను మోసం చేసిన ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు గుణపాఠం చెబుతారని అన్నారు,ప్రభుత్వం ఏర్పడి 22 నెలలు గడిచిన ఇచ్చిన గడిచినహామీలు నేరవేర్చలేదని, గ్రామాలలో ఎక్కడి చెత్త అక్కడే ఉండి పారిశుద్యం కుంటు పడిందని. భద్రాచలం నుండి వెంకటాపురం వరకు రహదారులు గుంతల మయంగా మారిందని బి ఆర్ ఎస్ పార్టీ నాయకత్వంలో రోడ్లపై రాస్తారోకోలు నిర్వహించాలని పిలుపునిచ్చారు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు ఈ ప్రభుత్వానికి బుద్ధి చెబుతారని రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలుపుకు నిదర్శనంగానే పార్టీ ఆదేశానుసారం గులాబీ జెండాను ఎగరవేయడం జరిగింది. తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు సోయం రాజారావు సీనియర్ నాయకులు సయ్యద్ అజీజ్ జనసరాసీనియర్ నాయకులు సయ్యద్ అజీజ్ దొడ్డి సూరిబాబు సూరిబాబు దినసరపు భాస్కర్ రెడ్డి అంకాల శ్రీనివాసరావు కాకి అనిల్ పంజా రాజు తడికల బుల్లబ్బాయి గోరింట్ల వెంకటేశ్వరరావు గోసుల నరసింహారావు రాట్నాల శ్రీరామ్మూర్తి ఎడ్ల రాందాస్ సాంబశివరావు ఆర్.ఎం.పి రాజు నరసింహారావు తదితరులు పాల్గొన్నారు

# మన్ కీ బాత్” 127వ ఎపిసోడ్ వీక్షించిన డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి



## - ప్రధాని మోదీ సంస్కృత భాష, వందేమాతరం, కాఫీ ఉత్పత్తులపై మాట్లాడారు

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి, అక్టోబర్ 26 (నిజం న్యూస్)వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి గారు “మన్ కీ బాత్” 127వ ఎపిసోడ్‌ను వీక్షించారు. ఈ కార్యక్రమం మన్ కీ బాత్ కన్వీనర్ కాసుల నాగేంద్రబాబు ఆధ్వర్యంలో 167వ బూత్‌లో ఘనంగా నిర్వహించబడింది.ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గారు ప్రసంగిస్తూ, జీఎస్టీ మార్పులు అన్ని వర్గాల్లో సంతోషాన్ని నింపాయని తెలిపారు. “మన్ కీ బాత్” కార్యక్రమం ద్వారా దేశ ప్రజలతో తన ఆలోచనలు, అభిప్రాయాలు, అనుభవాలను పంచుకోవడం జరుగుతుందని అన్నారు.2014లో ప్రారంభమైన ఈ రేడియో ప్రసారం ప్రతి నెల చివరి ఆదివారం ప్రసారమవుతుంది. ఈరోజు ప్రసారమైన 127వ ఎపిసోడ్‌లో, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారు సంస్కృత భాష, వందేమాతరం గీతం, కాఫీ ఉత్పత్తులు, సర్దార్ పటేల్ జయంతి, భారతీయ కుక్కల జాతులు, వృక్షార్పణ కార్యక్రమాలు వంటి అంశాలపై వివరణాత్మకంగా మాట్లాడారు.సంస్కృతంపై మాట్లాడుతూ, “సంస్కృతం కేవలం మత గ్రంథాల భాష కాదుబీ అది మన సంస్కృతి, తత్వం, ప్రాచీన విజ్ఞానానికి ప్రతిబింబం. సోషల్ మీడియాలో యువత సంస్కృతంలో మాట్లాడుతున్న వీడియోలు ఈ భాషకు కొత్త జీవం ఇస్తున్నాయి” అని ప్రధాని పేర్కొన్నారు.వందేమాతరం గురించి మాట్లాడుతూ, “వందేమాతరం అంటే తల్లి భారతిపై మన ప్రేమ, భక్తి, ఏకతా భావాన్ని ప్రతిబింబిస్తుంది. బాంకిమ్ చంద్ర చటర్జీ రాసిన ఈ గీతం ఈ ఏడాది నవంబర్ 7న 150వ సంవత్సరోత్సవాన్ని జరుపుకోనుంది” అని గుర్తు చేశారు.అలాగే కాఫీ ఉత్పత్తుల గురించి మాట్లాడుతూ, “కొరాపుట్ కాఫీ ప్రత్యేక రుచితో పాటు స్థానికులకు ఉపాధి అవకాశాలను సృష్టిస్తోంది” అని వివరించారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్, ప్రధాన కార్యదర్శి కందికొండ శ్రీనివాస్, సీనియర్ నాయకులు కూనమల్ల పృథ్వీరాజ్, వనపర్తి మల్లయ్య, యువమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్, యువమోర్చా నియోజకవర్గ కన్వీనర్ మాజీ జూలూరి మనీష్ గౌడ్, యువమోర్చా నాయకులు ఎర్ర రాజు, ఎస్టీ మోర్చా నాయకులు బానోత్ రాజేందర్, అబ్బర బోయిన రాజు, పట్టణ కార్యదర్శి విక్రమ్, యువమోర్చా నాయకులు తప్పేట్ల సతీష్, కోరే కోటేష్, దార శ్రీకాంత్, దార అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# పనికి ఫలితం దక్కింది

**- రైతు నేస్తం - 2025 పురస్కారం అందుకున్న జిల్లా ఉద్యానవన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న**



మహబూబాబాద్, అక్టోబర్.26, టౌన్ రిపోర్టర్(నిజం న్యూస్)ఆదివారం స్వర్ణ భారతి ట్రస్ట్, ముచ్చింతల్, శంషాబాద్, హైదరాబాద్ నందు రైతు నేస్తం అవార్డ్ కార్యక్రమం లో భారత పూర్వ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ , ఉద్యాన, అనుబంధల శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు మరియు ఎడిటర్ రైతు నేస్తం యండపల్లి వెంకటేశ్వరావు (పద్మశ్రీ అవార్డ్ గ్రహీత) గార్ల చేతుల మీదుగా అధికారి అందించిన సేవలకు గాను జిల్లా ఉద్యాన %ఒ% పట్టు పరిశ్రమ అధికారి, జినుగు మరియన్న మహబూబాబాద్ రైతు నేస్తం %-% 2025 పురస్కారాన్నీ అందుకన్నారు. రైతులకు సేవ, నిత్యం రైతులకు అందుబాటులో ఉంటూ పంట మార్పిడి ద్వారా ఉద్యాన పంటల విస్తరణ, రైతులు పలు మేలైన యాజమాన్య పద్దతులు, సాంకేతిక పరిజ్ఞానం, రైతుల విజయ గాథలు మొదలైన విషయాలను తెలియజేస్తూ ఆయిల్ పామ్, పండ్లు, కూరగాయలు, పూలు, మల్బరీ, మునగ మొదలైన పంటల విస్తరణకు రైతులకు అవగాహన చేస్తూ, 30 (ముప్పై) వేల ఎకరాల విస్తీర్ణంలో ఆయిల్ పామ్ తోటల విస్తరణ చేసినందుకు మరియు ఉద్యాన పంటలు కూడా 10 (పది) వేల ఎకరాల విస్తరణ చేసినందుకు వారి సేవలను గుర్తిస్తూ విస్తరణ విభాగంలో రైతు నేస్తం %-% 2025 పురస్కారాన్నీ అందుకున్నారు.

## సింగరేణి రిటైర్డ్ ఆఫీసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వార్షిక సమావేశం




రామగుండం అక్టోబర్ 26,( నిజం న్యూస్) (26.10.2025) హైదరాబాద్‌లో జరిగిన,సింగరేణి రిటైర్డ్ ఆఫీసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సమావేశంలో...వంశీధర్ సీఎంపిఫ్ ప్రాంతీయ కమిషనర్– కొత్తగూడెం, పి.చిరంజీవి అసిస్టెంట్ కమిషనర్ కొత్తగూడెం సమావేశానికి హాజరై ప్రసంగించారు.వారిద్దరూ ఇద్దరూ ఈ క్రింది అంశాలపై హైలైట్ చేశారు. భారత ప్రభుత్వ ఆదేశాల మేరకు,పెన్షనర్లకు డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ గురించి అవగాహన కల్పించడానికి మరియు ప్రచారం చేయడానికి సీఎంపిఎఫ్ సంస్థ ఒక కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. సింగరేణి రిటైర్డ్ అధికారులతో..ప్రాంతీయ కమిషనర్ మరియు అసిస్టెంట్ కమిషనర్ సింగరేణి మేనేజ్‌మెంట్‌తో ఒప్పందం కుదుర్చుకుని,కోల్ బెల్ట్ ప్రాంతాలలో మరియు హైదరాబాద్‌లో కూడా శిబిరాలను కలిగి ఉండటానికి ఒక కార్యక్రమాన్ని రూపొందించారు.డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్‌లను ఉత్పత్తి చేసే




విధానాన్ని సభ్యులకు వివరంగా వివరించారు.స్వీయ పెన్షన్ లేదా వితంతు పెన్షన్‌ను కొనసాగించడానికి వారు జీవన్ ప్రమాణ్ యాప్ లేదా ఉమాంగ్ యాప్‌ను ఉపయోగించి లైఫ్ సర్టిఫికేట్‌ను రూపొందించవచ్చని కూడా వివరించారు.డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్లు,సవరించిన రివైజెడ్ పెన్షన్ పేమెంట్ ఆర్డర్ కాపీలు మరియు వితంతు పెన్షన్ క్లెయిమ్‌ల పరిష్కారంపై వ సభ్యులు లేవనెత్తిన సందేహాలకు రీజినల్ కమిషనర్,అసిస్టెంట్ కమిషనర్ ద్వారా, సమాధానం ఇవ్వబడుతుందని..పదవీ విరమణ చేసిన ఉద్యోగుల ఫిర్యాదులను ఎప్పుడైనా పరిష్కరిస్తామని అధికారులు హామీ ఇచ్చారు.ఫోన్ ద్వారా లేదా వ్యక్తిగతంగా వారిని సంప్రదించాలని సూచించారు.పి వాసుదేవరావు అధ్యక్షతన జరిగిన,వార్షిక జనరల్ బాడీ సమావేశం అధ్యక్షుడు మరియు శ్రీ జెవి దత్తాత్రేయులు ప్రధాన కార్యదర్శి మరియు ఇతర ఆఫీస్ బేరర్లు మరియు దాదాపు 200 మంది అధికారులు సమావేశానికి హాజరయ్యారు.సమావేశానికి హాజరైన సభ్యులందరూ.. సంతోషం వ్యక్తం చేశారు మరియు సీఎంపిఎఫ్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.వా

## క్షమాపణ అడిగే అర్హత కోల్పోయిన కల్వకుంట్ల కుటుంబం.

**- అహ్మద్ ఖాన్ మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ తెలంగాణ ముస్లిం సంఘాల జే.ఏ.సీ.**



మహబూబాబాద్,అక్టోబర్,26,టౌన్ రిపోర్టర్(నిజం న్యూస్)

శనివారం నిజామాబాద్ లో కల్వకుంట్ల కవిత తమ బి ఆర్ ఎస్ పార్టీపాలనలో తెలంగాణ ఉద్యమకారులకు, తెలంగాణ అమరవీరుల కుటుంబాలకు అన్యాయం చేశామనే విషయాన్ని ప్రస్తావిస్తూ, క్షమాపణ కోరింది.కానీ,తెలంగాణ ఉద్యమకారులకు, అమరవీరుల కుటుంబాలకు క్షమాపణ కోరే అర్హతను సైతం కల్వకుంట్ల కుటుంబం ఎప్పుడో కోల్పోయింది.1200 మంది పైగా అమరవీరులైతే వాళ్ల కుటుంబాలను ఆదుకోలేదు. ఉద్యమకారులు బి.ఆర్.ఎస్. పార్టీ అధికారంలో ఉన్న సమయంలో ధీనమైన స్థితిలో ఉన్నప్పటికీ, కనీసం మానవీయకోణంలో కూడా చూడకుండా, ఆ కుటుంబాలను రోడ్డుపాలు చేసింది ఈ కల్వకుంట్ల కుటుంబం తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన పదేళ్లలోనే ఉద్యమకారుల ఉనికి లేకుండా చేసిన కల్వకుంట్ల కుటుంబాన్ని ఉద్యమకారులు ఎన్నటికీ క్షమించరు. తమకు జరిగిన ద్రోహాన్ని ఉద్యమకారులు జీవితాంతం గుర్తుంచుకుంటారు ఈరోజు తెలంగాణ ఉద్యమకారులు అత్యంత దయనీయ పరిస్థితిలో ఉన్నారు రేవంత్ రెడ్డి ప్రభుత్వం సైతం తెలంగాణ ఉద్యమకారులను ఒక పావులాగా వాడుకొని అధికారంలోకి వచ్చింది. కానీ, ఉద్యమకారులకు న్యాయం చేయలేకపోయింది కల్వకుంట్ల కవిత తెలంగాణ ఉద్యమకారులను వంచించే పనిలో ఉంది. ఆమె చర్యలను ఉద్యమకారులు గమనిస్తూనే ఉన్నారు. కల్వకుంట్ల కుటుంబం మరోసారి ఉద్యమకారులను తమ స్వార్థానికి వాడుకోపోతుంది అన్నారు .

## ఆర్థిక సాయం అందజేత

వలిగొండ అక్టోబర్ 26 (నిజం చెపుతాం) మండల పరిధిలోని వెల్వర్తి గ్రామానికి చెందిన పరకాల లక్ష్మమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించడం జరిగింది. నిరుపేద కుటుంబం కావడంతో ఆ కుటుంబానికి ఆసరాగా గ్రామస్తులు చందాలు చేసి ఇరవై మూడు వేల రూపాయలు ఆదివారం మృతురాలు కుమారుడు పరకాల స్వామికి అందించారు. ఈ కార్యక్రమంలో పరకాల వెంకటేశం, పరకాల మల్లేశం, మల్లం నరేష్, పరకాల దశరథ, పరకాల సత్తయ్య, పరకాల పవన్, మల్లం నరేష్, పరకాల సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.




## నిరుపేద కుటుంబానికి ఆపన్నహస్తం అందించండి

కొత్తగూడ మండల రిపోర్టర్ అక్టోబర్ 26 నిజం న్యూస్ మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండలానికి చెందిన బుర్కా ప్రశాంత్ ఈ నెల 23న అకాల మరణం చెందారు. ప్రశాంత్ కుటుంబం ఆర్థికంగా బలహీన స్థితిలో ఉంది. ఇద్దరు చిన్న పిల్లలతో ఆయన భార్య జీవన పోరాటం కొనసాగిస్తోంది.ఉండడానికి సరైన ఇల్లు లేక, కుటుంబ పోషణ భారంగా మారింది. ఈ పరిస్థితుల్లో సమాజంలోని దాతలు, సేవా మనస్కులు ముందుకు వచ్చి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాలని స్థానికులు విజ్ఞప్తి చేశారు.

సహాయం పంపవలసిన ఫోన్ పే / గూగుల్ పే నంబర్లు:

- విజయ్ కుమార్ %- 9010776290

-అజ్మీర్ %- 9441717149

%సహాయం చేసిన వారు స్క్రీన్ షాట్ పంపగలరు.

ప్రతీ చిన్న సహాయం ఒక కుటుంబానికి జీవనాధారంగా నిలుస్తుంది.

## ప్రభుత్వం వెంటనే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి..

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: 26(నిజం చెపుతాం భువనగిరి పట్టణ మున్సిపల్ పరిధిలోని బొమ్మాయి పల్లి 11వ వార్డు రైల్వే స్టేషన్ వద్ద ఐకెపి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించాలని సిపిఐఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టిపల్లి అనురాధ డిమాండ్ చేశారు.రైతులు వరి ధాన్యము కేంద్రానికి ధాన్యం కుప్పలు ఆరబోసి సుమారు 20 రోజులు గడుస్తున్న ఇప్పటివరకు ప్రభుత్వం ఐకెపి ద్వారా వరి ధాన్యం కొనుగోలు చేయడం లేదు. సంబంధిత అధికారులు, జిల్లా కలెక్టర్ ఈ రైతుల ధాన్యం గురించి పట్టించుకోవడం లేదు. తేమ శాతం14 వచ్చిన ధాన్యం కొనుగోలు చేయడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని గతంలో 20 శాతం పైన తేమ వచ్చిన కొనుగోలు చేసినారు. ఇప్పుడు 14 తేమ వచ్చే వరకు ఆరబెట్టాలని అధికారులు రైతులకు సూచిస్తున్నారు. ఈ అడపా తడప వర్షాల వలన ఎప్పుడు వర్షం వస్తుందో ఎప్పుడు ఎండ కొడుతుందో తెలియని పరిస్థితిలో రైతులు ఆందోళన చెందుతున్నారు. 20 రోజుల నుండి రోజు కూలీలతో పాటు మేము కుటుంబ సభ్యులతో సహా ఆరబెట్టడం ఎండబెట్టడం ధాన్యాన్ని రాశులు పోసి అధికారులు ఎప్పుడు వచ్చి తూకం చేస్తారని ఎదురు చూస్తున్నాం అని రైతులు ఆరు కాలం కష్టపడి పండించిన పంటను సకాలంలో కొనుగోలు చేసి రైతులకు మాట ఇచ్చిన ప్రకారము మద్దతు ధరతో పాటు 500 రూపాయలు బోనస్ తో కలిపి ధర ఇవ్వాలని రైతులు కోరుతున్నారు. రెండు రోజుల్లో ధాన్యాన్ని కొనుగోలు చేయని లేని పక్షంలో ధాన్యాన్ని అంతా కలెక్టర్ కార్యాలయం ముందుకు తీసుకుని వస్తామని అన్నారు. చుట్టుపక్కల గ్రామాలలో అక్కడక్కడ ఐకేపీ సెంటర్లు ప్రారంభించి ప్రభుత్వం ఖరీదు చేస్తున్నట్లుగా పేపర్ల వార్త వరకే పరిమితం జరుగుతున్నది కానీ భువనగిరి మున్సిపాలిటీ ఏరియాలోని రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేయడానికి ఐకెపి సెంటర్ ని వెంటనే ప్రారంభించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐఎం పట్టణ కార్యదర్శి మాయా కృష్ణ,పట్టణ కార్యవర్గ సభ్యులు బందల ఎల్లయ్య,వనం రాజు,కల్లూరి నాగమణి,పట్టణ కమిటీ సభ్యులు వోల్దాస్ అంజయ్య,పర్వత్ బాలకృష్ణ,బండి రవి,కడారి సత్యనారాయణ,చిలుకూరి దానిరెడ్డి,లక్ష్మారెడ్డి,పర్వత్ కవిత,బండి చంద్రకళ,గంజి అండాలు,తుమ్మ కమలమ్మ,జిట్ట స్వర్ణలత, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## 59వ వారం విజయవంతంగా కొనసాగిన ఉచిత భోజన కార్యక్రమం

నవాబ్ పేట అక్టోబర్ 25, (నిజం చెపుతాం) ఆదివారం నవాబుపేట మండల కేంద్రానికి సంత కొరకు (అంగడి) చుట్టుముట్టు గ్రామాల నుండి మరియు తండాల నుండి దాదాపు 70 గ్రామాల నుండి వచ్చే ప్రజల కొరకు జే కె కుటుంబ ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత భోజనం విజయవంతంగా ముగిసింది.



## చెడు అలవాట్లకు బానిస కావద్దు -ఎస్ఐ సురేష్

వేలేరు అక్టోబర్ 26(నిజం న్యూస్ )హన్మకొండ జిల్లా వేలేరు మండల కేంద్రములోని గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ రౌతు అజయ్ సమక్షంలో విద్యార్థులను ఉద్దేశించి వేలేరు ఎస్ఐ సురేష్ మాట్లాడుతూ చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, సైబర్ మోసలపై అప్రమత్తంగా ఉండాలని మత్తు పదార్థాలకు బానిస కావద్దని విద్యార్థులకు తగు సలహా సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు,ఉపాధ్యాయులు, పోలీస్ బృందం పాల్గొన్నారు.




## పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక


డిండి అక్టోబర్26, నిజంచెపుతాం: డిండి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1981- 82 సంవత్సరంలో పదవ తరగతి విద్యను అభ్యసించిన విద్యార్థిని ,విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాల్యంలో ఒకచోట చదువుకున్న వారంతా నాలుగున్నర దశాబ్దాల అనంతరం ఒకే చోట కలుసుకునే కార్యక్రమం నాడు తరగతి గదిలో చేసిన చిలిపి చేష్టలు మామిడి చెట్లు, చింత చెట్లు ఎక్కి కాయలు కోయడం చిలిపిచేష్టలను ప్రశ్నించిన ఉపాధ్యాయులు తమ చిలిపి చేష్టలను ప్రశ్నించిన తీరు సవరించిన మార్గం అన్ని విషయాలను బాల్య స్మృతులను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా తమ తోటి స్నేహితులు మరణించిన ఎనిమిది మందితో పాటు ఉపాధ్యాయులకు సంతాపం తెలిపి సమావేశం ప్రారంభించారు. నాటి గురువులు జగపతిరావు మాలతమ్మలను ఘనంగా శాలువాలతో సన్మానించి ఆనాడు తరగతి గదిలో చేసిన చిలిపి చేష్టలను గుర్తు చేసుకున్నారు. అనంతరం ఒకే చోట భోజనాలు చేసి ఒకరికొకరు గుర్తులుగా సెల్ఫీలు ,ఫోటోలు తీసుకున్నారు .ఈ కార్యక్రమంలో సెక్రటేరియట్ అదనపు కార్యదర్శిగా పదవి విరమణ చేసిన మాధవరం నరేందర్ రావు తో పాటు ఆర్గనైజర్లు బిక్కుమల్ల శ్రీనివాసులు, గుమ్మడవల్లి శ్రీనివాస్, జూలూరు నగేష్, శ్రీరామదాసు మధుసూదనాచారి, తో పాటు పానుగంటి లక్ష్మీనరసింహ, రాజేందర్ రెడ్డి, శ్రీనివాసులు, సభావట్ రాములు, ఏసోబు, తిరుపతయ్య, రాజేశ్వరి, అరుణమ్మ, విజయమ్మ, తదితరులు ఉన్నారు అనంతరం కార్యక్రమం ఏర్పాటులో కీలక భూమిక వహించిన మాధవరం నరేంద్రరావును పదవీ విరమణ పురస్కరించుకొని ఘనంగా సన్మానించారు కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ గుర్తింపుగా మెమొంటోలు బహుకరించారు. దాదాపు 35 మంది పాల్గొన్నారు



## ఎలక్ట్రీషన్ యూనియన్ మండల అధ్యక్షుడిగా కుందూరు కరుణాకర్ రెడ్డి

గూడూరు ప్రతినిధి అక్టోబర్ 26 నిజం చెబుతాం మండలంలో మండల ఎలక్ట్రిషన్ యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో మండల ఎలక్ట్రిషన్ యూనియన్ కమిటీని ఎన్నుకోవడం జరిగిందని ఎలక్ట్రిషన్ యూనియన్ మండల అధ్యక్షుడుగా కుందూరు కరుణాకర్ రెడ్డి ఉప అధ్యక్షులు గంధపురెడ్డి సుదర్శన్ రెడ్డి,కార్యదర్శి పబో బజు, యాక చారి, కోశాధికారి బోల్లి కొండ శ్రీనివాస్, సహాయ కార్యదర్శి నల్ల మాస శ్రీనివాస్, కమిటీ సభ్యులు గడిల యాదగిరి,దాసరి లింగమూర్తి, మేడి సమ్మయ్య, దిడ్డి అశోక్,నూన వత్ వెంక్న, ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని ఆయన అన్నారు . ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ గూడూరు మండలంలో ఎలక్ట్రిషన్ యూనియన్ పరపతి సంఘం బలోపేతానికి కృషి చేస్తానని ప్రతి ఎలక్ట్రిషన్ సభ్యునికి ఇన్సూరెన్స్ మెంబర్షిప్ కార్డు ఇప్పించడం జరిగిందని వారికి ఇన్సూరెన్స్ అన్ని విధాల ముందుండే సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు.





Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# మృతుని కుటుంబానికి బియ్యం అందజేత

ఆలేరు అక్టోబర్ 26 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొల్లూరు గ్రామానికి చెందిన కట్కూరి అంజయ్య ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం ఆలేరు మండల అధ్యక్షుడు గంగాధరి సుధీర్ కుమార్ ఆదివారం నాడు కుమ్మరి సంఘం నాయకులతో కలిసి కొల్లూరు గ్రామానికి వెళ్లారు.మృతుని నివాసానికి చేరుకున్న సుధీర్ కుమార్ కుటుంబ సభ్యులను పరామర్శించి వారి బాధను పంచుకున్నారు.ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పిస్తూ కుమ్మరి సంఘం ఎల్లప్పుడూ తమ సభ్యుల పక్షాన నిలుస్తుంది అని పేర్కొన్నారు.అనంతరం మృతుని కుటుంబానికి 50 కేజీల బియ్యాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో కుమ్మరి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గంగాధరి పరమేశ్వర్ టీవీ,మండల ప్రధాన కార్యదర్శి జివిలికపల్లి సత్యనారాయణ,నాయకులు కొరుటూరి



బాల్ రాజు,కట్కూరి సిద్ధులు,గంగాధరి మహేందర్, షారాజీపేట గ్రామ అధ్యక్షుడు శనిగరం రవీందర్,కొల్లూరు గ్రామ అధ్యక్షుడు కట్కూరి రవి,గొలనుకొండ గ్రామ అధ్యక్షుడు కట్కూరి బాలస్వామి,కట్కూరి కృష్ణమూర్తి,కట్కూరి గోపి, కట్కూరి కరుణాకర్, కట్కూరి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టు వస్త్రాలు ,మేకపోతును అందించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య.

తుర్కపల్లి, అక్టోబర్ 25(నిజం చెపుతాం) : తుర్కపల్లి మండలం దత్తాయిపల్లి గ్రామానికి చెందిన మార్క సంధ్య వెంకటేష్ ఇందిరమ్మ ఇళ్లు నూతన గృహప్రవేశ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొని...అయన ఇచ్చిన మాట ప్రకారం లబ్ధిదారులకు పట్టు వస్త్రాలు ,మేకపోతును అందజేశారు.ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ.... గత పాలకులు పేదల గురుంచి ఏ మాత్రం పట్టించుకోకుండా డబుల్ బెడ్ రూమ్ ఇస్తామని... ఏ ఒక్కరికి కూడా ఇల్లు ఇవ్వకుండా పేద ప్రజలని మోసం చేసి పది సంవత్సరాలు పబ్బం గడిపారు అని... కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనా వచ్చాక ఇచ్చిన మాటకి కట్టుబడి ప్రతి పోదోడికి న్యాయం చెయ్యాలని ఇల్లు లేని వారికి ఇందిరామ్మా ఇల్లు ఇస్తునమాని అన్నారు. అనంతరం లబ్దిదారులు మాట్లాడుతూ... ప్రజా పాలనలో మా కుటుంబానికి ఇల్లు రావటం చాలా సంతోషం గా



ఉందని.. అలాగే మన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, ఆలేరు ఎమ్మెల్యే అయిలన్న కి వారి కుటుంబం నుండి ధన్యవాదములు తెలుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమం లో మండల నాయకులు, దత్తయిపల్లి పెద్దలు, పురాప్రముఖులు, యువకులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉదయ్ కిరాణా అండ్ జనరల్ స్టోర్ ప్రారంభోత్సవానికి హాజరైన సుధీర్

ఆలేరు అక్టోబర్ 26 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం రాఘవాపురం గ్రామంలో ఉదయ్ కిరాణా అండ్ జనరల్ స్టోర్ ను ఆదివారం ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం ఆలేరు మండల అధ్యక్షుడు గంగదారి సుధీర్ కుమార్ హాజరయ్యారు.ఈ సందర్భంగా సుధీర్ మాట్లాడుతూ ఉదయ్ స్నేహితుడనీ,తన కృషి,ధైర్యంతో వ్యాపార రంగంలో అడుగుపెట్టడం అభినందనీయ




విషయం.అతను మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకుంటున్నానని పేర్కొన్నారు.అలాగే స్థానిక యువతకు ఆదర్శంగా నిలిచేలా ఉదయ్ చేసిన ప్రయత్నం ప్రశంసనీయమని ఆయన తెలిపారు.కార్యక్రమంలో కుమ్మరి సంఘం మీడియా విభాగం సభ్యుడు గంగదారి శ్రావణ్ కుమార్,గ్రామ పెద్దలు,యువకులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# సీనియర్ కాంగ్రెస్ నాయకుడు జూకంటి కిష్టయ్యకు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఘన నివాళి

ఆలేరు అక్టోబర్ 26 (నిజం చెపుతాం)ఆలేరు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దీర్ఘకాలంగా సేవలందించిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు జూకంటి కిష్టయ్య గారు అనారోగ్యంతో మృతి చెందారు.ఈ విషయం తెలిసిన వెంటనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య స్వయంగా హాజరై కిష్టయ్య మృతదేహానికి పూలమాల వేసి ఘన నివాళు లర్పించారు.అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి,వారి బాధను పంచుకున్నారు. కిష్టయ్య అంత్యక్రియల కోసం ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ జూకంటి కిష్టయ్య పార్టీ పట్ల విశ్వాసం కలిగిన,నిబద్ధత గల సీనియర్ నాయకుడు.ఆయన చేసిన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయి.కాంగ్రెస్ పార్టీకి ఆయన చేసిన కృషి యువతకు



ప్రేరణ అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ఎం.ఏ.ఎజాజ్,నాయకులు వెంకట్ రాజు,మల్లెల శ్రీకాంత్,అలాగే స్థానిక కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు మోటకొండూరుకు రానున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి...





**- పక్కా ప్రభుత్వ భవనాలకు శంకుస్థాపన చేయనున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**
**- తహశీల్దార్, మండల ప్రజా పరిషత్ కార్యాలయాల నూతన భవన నిర్మాణ పనులకు శంకుస్థాపనలు.**



మోటకొండూరు: అక్టోబర్ 26(నిజం చెపుతాం)మోటకొండూరు మండల కేంద్రంలో నూతనంగా నిర్మాణం చేయబోయే తహసిల్దార్ కార్యాలయం,మండల ప్రజా పరిషత్ కార్యాలయ నూతన భవనాలను నిర్మాణం చేయుటకు శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమానికి తెలంగాణ రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి,ఇంచార్జి మినిస్టర్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య,భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథులుగా రానున్నారు.ముందుగా భవనాల నిర్మాణాలకు శంకుస్థాపన చేసి అక్కడి నుండి మోటకొండూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొంటారు.ఈ సభలో నూతనంగా ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను పంపిణీ చేయనున్నారు.అనంతరం శారాజీపేట, కాటేపల్లి,జిన్నింగ్ మిల్లులను ప్రారంభించనున్నారు. మోటకొండూరు మండల కేంద్రంలో సోమవారం రోజు జరగబోయే మంత్రుల పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను సభ స్థలాన్ని ఏర్పాట్లను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పరిశీలించారు. ఆ సమావేశానికి మోటకొండూరు మండలం నుండి అదేవిధంగా ఆలేరు నియోజకవర్గంలోని అన్ని మండలాలలో నుండి పెద్ద ఎత్తున కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# పవన్ కళ్యాణ్ నియోజకవర్గంలో రైతులకు తీవ్ర అన్యాయం





**- 76 సంవత్సరాలుగా రైతులు పేరు మీద ఉన్న భూమిని దేవస్థానం కు అప్పగింత.**
**- నవంబర్ 1న జరిగే వేలంపాటను అడ్డుకోండి**
**- సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు రైతులకు పిలుపు.**

కాకినాడ జిల్లా, అక్టోబర్ 26 (నిజం ప్రతినిధి):యు కొత్తపల్లి మండలం కొమరగిరి పంచాయతీకి సంబంధించిన సర్వేనెంబర్ 121 122 గల 20 ఎకరాల జురాయితీ భూమిని 1949 నుండి బలహీనవర్గాల కు చెందిన రైతులు సాగు చేసుకుంటున్నారని కానీ నేడు మూడు రోజుల క్రితం దేవస్థానం డిపార్ట్మెంట్ వారు బోర్డు పెట్టి జెండాలు పాతి ఇది మా భూమి అని చెప్పడం అన్యాయమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పిఠాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే గౌరవనీయులు పవన్ కళ్యాణ్ గారు ఇలాకాలో రైతులకు అన్యాయం జరగడం దారుణమని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు అన్నారు.ఆదివారం ఉదయం సిపిఐ జిల్లా కార్యదర్శి కే బోడకొండ సహాయ కార్యదర్శి తోకల ప్రసాద్ పిఠాపురం నియోజకవర్గ కార్యదర్శి శాఖ రామకృష్ణ ఏపీ రైతు సంఘం జిల్లా కన్వీనర్ నక్క శ్రీనివాసరావు తదితరులతో కూడిన బృందం కొమరగిరి లో 20 ఎకరాల భూమిని పరిశీలించింది అక్కడ రైతుల ఆవేదనను ఆలకించింది ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ బ్రిటిష్ ప్రభుత్వం నుండి అంటే సుమారు 90 సంవత్సరాలుగా పొజిషన్లో ఉండి లింక్ డాక్యుమెంట్లు , పాస్ పుస్తకాలు, పేరడంగల్ వన్ బి రికార్డు రెవిన్యూ పనులు రైతు భరోసా లోన్స్ ఇన్ని అర్హతలు ఉన్న భూమిని ఎండోమెంట్ అటాచ్మెంట్ చేసుకోవడం దారుణమన్నారు 2006 సంవత్సరం నుండి ఇది కోర్టులో ఉన్న ఇప్పటికి ఎండోమెంట్ వెనకాల కొంతమంది అధికార పార్టీ పెద్దల హస్తంతో ఈ కుట్ర జరిగిందన్నారు 2012 అప్పటి కలెక్టర్ ఆర్డిఓ స్థానిక తాసిల్దార్ ఇది ఎండోమెంట్ భూమి కాదని జరాయితి భూమిని పేపర్ ప్రకటన ఇచ్చిన అధికార పార్టీ అండదండలతో ఈ భూమిని ఆక్రమించుకున్నారని మధు విమర్శించారు ఇన్ని సంవత్సరాలగా ఏ ఎమ్మెల్యే ఏ అధికారులు ఈ భూమిపై కన్నెత్తి చూడలేదని కానీ నేడు స్థానిక ఎమ్మెల్యే ఇంచార్జ్ అండదండలతోనే ఇదంతా జరిగిందని రైతులు ఆవేదన చెందుతున్నారని మధు పేర్కొన్నారు నవంబర్ 1న గొర్స ప్రాంతంలో వేలంపేట పెట్టారని ఇలాంటి అన్యాయమైన వేలం పాటను చుట్టుపక్కల ఉన్న రైతులు వారికి అండగా వచ్చి అడ్డుకోవాలని అన్ని రాజకీయ పార్టీలు అన్ని ప్రజాసంఘాలు మద్దతు తెలపాలని మధు కోరారు దీనిపై పిఠాపురంలో రౌండ్ టేబుల్ వేసి భవిష్యత్తు కార్యచరణ ప్రకటిస్తామని మధు ప్రకటించారు.ఈ కార్యక్రమంలో రైతులు సత్యనారాయణ సుబ్బారావు కృష్ణ బాపనయ్య దానయ్య తదితరలు పాల్గొన్నారు.

# మొంథా తుఫాను 28న కాకినాడ సమీపంలో తీరం దాటే అవకాశం ఉంది-అధికారులంతా అప్రమత్తంగా ఉండాలి:సిఎస్

-ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా..చల్లా శ్రీనివాస్ జిల్లా బ్యూరో... అక్టోబర్ 26..నిజం చెపుతాం న్యూస్.... మొంథా తుఫాను ఈనెల 28వ తేదీన కాకినాడ సమీపంలో తీరాన్ని తాకుతుందని భారత వాతావరణ శాఖ అంచనా వేసిన నేపథ్యంలో అధికార యంత్రాంగమంతా అప్రమత్తంగా ఉండి అవసరమైన అన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ జాల్లా కలెక్టర్లు సహా ఇతర అధికారులు అందరినీ ఆదేశించారు.తుఫాను ముందుస్తు సన్నాహాక చర్యలపై శనివారం ఆయన అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. తుఫాను ప్రభావం ఉండే అన్ని మండలాల్లో వెంటనే కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.అలాగే గ్రామ స్థాయిలోని సిబ్బంది అంతా క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉండాలేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని సిఎస్ ఆదేశించారు. మొంథా తుఫాను ఈనెల 28వ తేది సాయంత్రం లేదా రాత్రికి కాకినాడ సమీపంలో తీరం దాటే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా అని సిఎస్ పేర్కొన్నారు.దాని ప్రభావంతో గంటకు 90 నుండి 100 కి.మీ.ల.వేగంతో ఈదురు గాలులు వీయవచ్చని,ఈనెల 26వ తేది ఆదివారం నుండి తుఫాను ప్రభావం కనిపిస్తుందని చెప్పారు.అదే సమయంలో తీర ప్రాంత జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు.కావున మత్స్యకారులు ఎవరూ ఈరోజు నుండి సముద్రంలోకి చేపల వేటకు వెళ్లవద్దని సిఎస్ స్పష్టం చేశారు.తాగునీరు పాలు,కూరగాయలు, కొవ్వొత్తులు వంటి అవసరమైన ఇతర నిత్యావసర వస్తువులను తగిన ప్రదేశాలలో పౌర సరఫరాల శాఖ తగినంత మేరఅందుబాటులో ఉంచాలని ఆదేశించారు.అవసరాన్ని బట్టి పల్లపు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు తుఫాను షెల్టర్లును సిద్ధంగా ఉ ఒడడంతో పాటు వివిధ ప్రాంతాల్లో తుఫాను పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు సన్నద్ధమై ఉండాలని సిఎస్ విజయానంద్ కలెక్టర్లకు స్పష్టం చేశారు.తుఫాను కారణంగా ఎక్కడైనా విద్యుత్ కు అంతరాయం కలిగితే వెంటనే విద్యుత్ సరఫరాను



పునరుద్ధరించేందుకు చర్యలుతమ తీసుకునేలా కలెక్టర్లు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.తుఫాను ప్రభావంతో రోడ్లపై చెట్లు కూలి రవాణాకు అంతరాయం కలిగితే వెంటనే ఆచెట్ల కొమ్మలను కత్తిరించి చెటల కొమ్మలను తొలగించి రహదారి మార్గాలను పునరుద్ధరించేందుకు సకాలంలో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.టెలికమ్యునికేషన్ వ్యవస్థ దెబ్బతింటే వివిధ టెలికాం ఆపరేటర్లతో సమన్వయంతో మొబైల్ టవర్ల వద్ద జనరేటర్ల ఏర్పాటు ద్వారా టెలికమ్యునికేషన్ సేవలను సకాలంలో పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.తుఫాను ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా నీటి ఎద్దడి నివారణ, వరదల నియంత్రణ వరద ప్రభావం తగ్గించడానికి చెరువులు, కాలువలు,నదులు వంటి నీటి వనరులను నిరంతరం పర్యవేక్షించాలని సిఎస్ విజయానంద్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.లంక,పల్లపు ప్రాంత గ్రామాల్లోని గర్భిణీ స్త్రీలను ముందుగానే ఆరోగ్య కేంద్రాలకు తరలించేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు.అదే విధంగా తుఫాను సమయంలో అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు చేయవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.తుఫాను పరిస్థితులపై ఎప్పటికప్పుడు భారత వాతావరణ శాఖ మరియు రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ నుండి నిరంతరం తాజా హెచ్చరికలు, సమాచారం జారీ చేయబడతాయి కావున క్షేత్ర స్థాయిలోని అధికారులు సిబ్బంది అంతా అత్యంత అప్రమత్తంగా ఉ ండాలని సిఎస్ విజయానంద్ ఆదేశించారు.

# మొంథా తుఫాన్ నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి -మంత్రి వాసంశెట్టి సుభాష్

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో...అక్టోబర్ 26.. నిజం చెపుతాం న్యూస్... బంగాళాఖాతంలో ఏర్పడిన మొంథా తుఫాను నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ప్రజలకు సూచించారు. భారత వాతావరణ శాఖ సూచనల మేరకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యార్థుల క్షేమాన్ని దృష్టిలో ఉ ంచుకొని ఈనెల 28,29 తేదీల్లో పాఠశాలలకు సెలవు ప్రకటించారని మంత్రి పేర్కొన్నారు. తుఫాను ప్రభావాన్ని బట్టి తదుపరి చర్యలు తీసుకుంటామని తెలిపారు.తీర ప్రాంతాల్లో తుఫాను ప్రభావం అధికంగా ఉండే అవకాశం ఉన్నందున ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాల కలెక్టర్లతోనూ, కృష్ణా జిల్లా కలెక్టర్ తోనూ మాట్లాడి తగు ఆదేశాలు జారీ చేశామన్నారు. ప్రభుత్వం అన్ని జిల్లాలకు ఇప్పటికే ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందన్నారు. ముఖ్యంగా తీర ప్రాంతాలైన కృష్ణా, గోదావరి, ఉత్తరాంధ్ర జిల్లాలు ప్రజలు మరింత అప్రమత్తతో ఉండాలని కోరారు. తుఫాను 28 రాత్రి



కృష్ణా - విశాఖపట్నం మధ్య కాకినాడ సమీపంలో తీరం తాకే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది అన్నారు.తుఫాను రాకముందే గరిష్ట గాలి వేగం 90-110 కిమీ వరకు ఉండే అవకాశం ఉన్నందున ప్రజలు బయటకు రాకుండా సురక్షితంగా ఉండాలన్నారు. తీరప్రాంత గ్రామాలు, మత్స్యకారులు, పర్యాటకులు తక్షణం అప్రమత్తం కావాలని కోరారు. బోట్లను హార్బర్‌లో నిలిపివేయాలని, అన్ని రక్షణ సామాగ్రిని సిద్ధంగా ఉంచాలని (లైఫ్ జాకెట్లు, రెస్క్యూ వస్తువులు) అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. తీరప్రాంత గ్రామాల ప్రజలును, అతి ప్రమాదాకరమైన ప్రాంతాలు నుంచి సురక్షితమైన ప్రాంతాలకు, తుఫాన్ షెల్టర్లకు ముందుగానే తరలించే చర్యలు చేపట్టామని ఈ సందర్భంగా వెల్లడించారు. స్థానిక అధికారులు, లైఫ్‌గార్డులు, పోలీసుల సూచనలు ఖచ్చితంగా పాటించాలన్నారు. విద్యుత్, సంచార నెట్‌వర్క్ సమస్యలను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు.ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు ప్రత్యేక శ్రద్ధతో ఉండాలన్నారు.రోడ్లు, జల మార్గాలు ప్రమాదకరంగా మారే అవకాశం ఉన్నందున ప్రయాణాలు వాయిదాలు వేసుకుంటే మంచిదని సూచించారు. తుఫాను కోసం ఇబ్బందులు ఉంటే ఆయా కంట్రోల్ రూమ్ లకు ఫోన్ చేసి సహాయం పొందాలని మంత్రి సుభాష్ ప్రజలకు తెలిపారు.

# షష్టి మహోత్సవ పందిరిరాట కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నల్లమిల్లి దంపతులు




తూర్పుగోదావరి జిల్లా (బిక్కవోలు)చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో.. అక్టోబర్ 26..నిజం చెపుతాం న్యూస్... ప్రముఖ పుణ్యక్షేత్రం బిక్కవోలులో వెంచేసి ఉన్న శ్రీ కుమార సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానంలో షష్ఠి మహోత్సవ కార్యక్రమానికి ఆదివారం ఘనంగా శ్రీకారం పలికారు. ఈ సందర్భంగా పందిరి రాట మంచి కార్యక్రమం అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, మహాలక్ష్మి దంపతుల చేతుల మీదుగా ఘనంగా నిర్వహించారు. వేద పండితుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నల్లమిల్లి దంపతులు పందిరి రాట ముహూర్త కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.... బిక్కవోలు షష్టి ఉత్సవాలు ఉభయ తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా, దేశవ్యాప్తంగా ప్రసిద్ధికెక్కాయని పేర్కొన్నారు. శ్రీ కుమార సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దర్శనానికి విశేష సంఖ్యలో భక్తులు హాజరవటం ఆనవాయితీగా వస్తుందన్నారు. భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు పటిష్టంగా చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. షష్టి ఉత్సవాల నిర్వహణను కూటమి ప్రభుత్వం భక్తిశ్రద్ధలతో, ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందన్నారు. భక్తులందరూ షష్టి ఉత్సవాల్లో శ్రీ కుమార సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని దర్శించుకుని స్వామివారి అనుగ్రహానికి పాత్రులు కావాలని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఈ సందర్భంగా ఆకాంక్ష వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రముఖులు, స్థానిక కూటమి నాయకులు, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# 50 ఏళ్ళుగా విశ్రాంతి ఉద్యోగులకు సేవలు అందించడం అభినందనీయం

కాకినాడ, అక్టోబర్ 26 (నిజం ప్రతినిధి):కాకినాడ ఏపీ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ 50 ఏళ్లుగా విశ్రాంత ఉద్యోగులకు సేవలు అందించడం అభినందనీయమని శ్రీవిశ్వ విజ్ఞాన ఆధ్యాత్మిక పీఠాధిపతి డాక్టర్ ఉమర్ ఆలీషా,ఎమ్మెల్సీ కర్రీ పద్మశ్రీ,కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు పేర్కొన్నారు .ఏపీ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ స్వర్ణోత్సవ వేడుకలు కాకినాడలో స్థానిక అర్బన్ తాసిల్దార్ కార్యాలయం ఆవరణలో గల ఆవరణలో పెన్షన్ భవన్ నందు ఘనంగా జరిగాయి.అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కే పద్మనాభం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీవిశ్వ విజ్ఞాన ఆధ్యాత్మిక పీఠాధిపతి డాక్టర్ ఉమర్ ఆలీషా,ఎమ్మెల్సీ కర్రీ పద్మశ్రీ,కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబులు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ఉత్సవాలను ప్రారంభించారు.ముందుగా పెన్షనర్స్ పితామహుడు డీఎస్ నకార విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, అనంతరం స్వర్ణోత్సవాల విజయోత్సవ స్థూపాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏపీ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ 50 ఏళ్లుగా విశ్రాంత ఉద్యోగులకు సేవలు అందించడం ఎంతో అభినందనీయమన్నారు.కూటమి ప్రభుత్వం విశ్రాంత ఉద్యోగులకు అండగా ఉంటుందని పేర్కొన్నారు.సమాజంలో విశ్రాంత ఉద్యోగులు సేవలు ఆదర్శనీయమని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం వారి సమస్యలు పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని తెలిపారు.



అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పి ఎస్. ఎస్. ఎన్. పి శాస్త్రి, రెడ్ క్రాస్ రాష్ట్ర అధ్యక్షులు వైడి రామారావు, ఎన్టీఆర్ యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సర్ డా.ఐవి.రావు, జిల్లా అధ్యక్షుడు పద్మనాభం తదితరులు ప్రసంగించారు.అనంతరం ముఖ్య అతిథులను అసోసియేషన్ ఆధ్వర్యంలో సత్కరించగా,అసోసియేషన్ సభ్యులు పద్మనాభం దంపతులను గజామాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధానకార్యదర్శి నూకరాజు,కోశాధికారి శేషగిరి,కృపవరం, సుబ్రమణ్యం,డాక్టర్ దూల్లపల్లి సుబ్బారావు,డా.వీరెడ్డి, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు లక్ష్మీ ప్రసన్న, కృపవరం, డా. గొల్లపల్లి సుబ్బారావు, పిల్లి సత్యనారాయణ మూర్తి పెన్షనర్లు,తదితరులు పాల్గొన్నారు.

# 'మంథా' తుఫాను నేపథ్యంలో ముందస్తు చర్యలు

**- మంథా' తుఫాను నేపథ్యంలో ముందస్తు చర్యలు మరియు సహాయ చర్యలపై రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు విజ్ఞప్తి.**



కాకినాడ, అక్టోబర్ 26 (నిజం ప్రతినిధి):రాబోయే తీవ్ర తుఫాను 'మంథా' నేపథ్యంలో, కాకినాడ ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలనే ఉద్దేశ్యంతో, రాజ్యసభ సభ్యులు, కాకినాడ వాసి, సానా సతీష్ బాబు నేడు జిల్లా కలెక్టర్ మరియు జిల్లా పోలీసు సూపరింటెండెంట్ (ఎస్పి) లకు అధికారికంగా లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు.వాతావరణ శాఖ హెచ్చరికల ప్రకారం, అక్టోబర్ 28వ తేదీ సాయంత్రం 'మంథా' తుఫాను కాకినాడ తీరాన్ని తాకే అవకాశం ఉన్న నేపథ్యంలో, ప్రాణ, ఆస్తి నష్టాన్ని నివారించేందుకు యుద్ధప్రాతిపదికన తక్షణ ముందస్తు మరియు సహాయక చర్యలు చేపట్టాలని సతీష్ బాబు కోరారు.తక్షణ తరలింపు: ముఖ్యంగా తీరప్రాంతం మరియు లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తక్షణమే తరలించాలి.నిరంతరాయ సేవలు: విద్యుత్ మరియు సమాచార వ్యవస్థలు నిరంతరంగా కొనసాగేలా ఏర్పాట్లు చేయాలిసరఫరాలు, ఆశ్రయాలు(షెల్టర్లు): అవసరమైన ఆహార, వైద్య సరఫరాలు మరియు పటిష్టమైన భద్రతా షెల్టర్లను అందుబాటులో ఉంచాలి.అప్రమత్తత: పోలీసు, వైద్య, మున్సిపల్ సహా అన్ని సంబంధిత శాఖల మధ్య సమన్వయం చేసి, అప్రమత్తతతో చర్యలు చేపట్టాలి. సానా సతీష్ బాబు తన లేఖలో, ప్రజల సహాయం మరియు పరిపాలనతో సమన్వయం కోసం తన కార్యాలయం 24 గంటలు అందుబాటులో ఉంటుందని తెలిపారు.

ప్రజల కోసం సహాయక నంబర్లు:
అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు ఈ క్రింది నంబర్లను సంప్రదించవచ్చు:
సానా సతీష్ బాబు కార్యాలయం సహాయక నంబర్లు:
0884 297 3555 9666622227

తుఫాను వలన ప్రభావితమైన ప్రజలకు సమాచార మరియు సహాయ కార్యక్రమాల లో తమ బృందం పూర్తిగా సహకరిస్తుందని ఆయన హామీ ఇచ్చారు. అవసరమైన ప్రతి సహాయానికి సానా సతీష్ బాబు ఫౌండేషన్ జిల్లా అధికారులతో కలిసి పనిచేయడానికి సంసిద్ధంగా ఉన్నాము అని తెలియజేసారు.

# మొంథా తుఫాన్.. నేపథ్యంలో పాఠశాలలకు సెలవు -జిల్లా కలెక్టర్ షణ్ముహన్ సగిలి.

కాకినాడ, అక్టోబర్ 26 (నిజం ప్రతినిధి): కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్, కాకినాడ వారి ఆదేశాల మేరకు రానున్న అతి భారీ తుఫాను ప్రభావ రీత్యా కాకినాడ జిల్లాలో గల అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేటు యాజమాన్యాలలోని అన్ని పాఠశాలలకు ది 27.10.2025 నుండి 31.10.2025 వరకు సెలవు ప్రకటించబడినది.ఎట్టి పరిస్థితులలోనూ తదుపరి సమాచారం ఇచ్చేవరకు ఏ పాఠశాలలను నిర్వహించ రాదు.ఉప విద్యాశాఖ అధికారులు మండల విద్యాశాఖ అధికారులు మరియు ప్రధానోపాధ్యాయులు పాఠశాల యొక్క రికార్డులన్నీ సురక్షితంగా ఉండే విధంగా తగు ఏర్పాట్లు చేసుకోవలెను మరియు రెవెన్యూ అధికారులకు అందుబాటులో ఉండి వారు తుఫాను పునరావాస కేంద్రం నిర్వహణ నిమిత్తము పాఠశాల ఆవరణ కోరినట్లయితే వారికి పాఠశాల తాళాలను అప్పగించవలసిందిగా ఆదేశించడమైనదితుఫాను రీత్యా తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా మీ పాఠశాల విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు వాట్సాప్ ద్వారా సమాచారాన్ని తెలియపరచవలెను.ఉప విద్యాశాఖ అధికారులు మరియు మండల విద్యాశాఖ అధికారులు జిల్లా విద్యాశాఖ అధికారి వారి అత్యవసర ఆదేశముల కొరకు నిరంతరం అందుబాటులో ఉండవలసిందిగా ఆదేశించడమైనది.ఈ విషయమై ప్రధానోపాధ్యాయులు మరియు మండల విద్యాశాఖ అధికారులు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించవలసిందిగా గౌరవ కలెక్టర్ మరియు జిల్లా మెజిస్ట్రేట్, కాకినాడ వారు ఆదేశించడమైనది.



# గాలి బంగ్లా మూవీ కి క్లాప్ కొట్టిన ముప్పన...

**- కెమెరా స్విచ్ ఆన్ చేసిన పేర్నిడి..**
**- గాలి బంగ్లా బ్లాక్ బస్టర్ అవ్వాలి : హీరోయిన్ నుపూర్ ముఖర్జీ..**
**- ధన్యవాదాలు తెలిపన డైరెక్టర్ సత్య సలాది...**



కాకినాడ జిల్లా, కాకినాడ, అక్టోబర్ 26 (నిజం ప్రతినిధి): ఎస్ ఎస్ ఫిలిం అకాడమీ బ్యానర్ పై వారెవ్వా జతగాళ్ళు యంగ్ డైరెక్టర్ సత్య సలాది కథ స్క్రీన్ ప్లే దర్శకత్వ పర్యవేక్షణ లో నిర్మిత మైన హర్రర్ సస్పెన్స్ మూవీ గాలి బంగ్లా చిత్రం షూటింగ్ సామర్లకోట పెద్దాపురం పరిసర ప్రాంతాల్లో శరవేగంగా జరుగుతుంది. పెద్దాపురం గాలి బంగ్లాలో జరిగే క్షుద్ర పూజ సన్నివేశాలను నటీనటులపై డైరెక్టర్ సత్య సలాది చిత్రీకరించారు. ప్రముఖ పారిశ్రామికవేత్త ముప్పవరపు వీర్రాజు 12వ షెడ్యూల్ కు క్లాప్ కొట్టగా పేర్నిడి ఈశ్వరరావు కెమెరా స్విచ్ ఆన్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన పెద్దాపురం నియోజకవర్గం ఉండూరు గ్రామానికి చెందిన మన జిల్లా వాసి సత్య సలాది పెద్దాపురం మహారాణి కాలేజీ లో ఇంటర్ డిగ్రీ చదువుకొని మన ప్రాంతానికి సంబంధించిన ఒక చక్కటి కథను ఎంతో పేరున్న ఈ గాలి బంగ్లా సినిమా టైటిల్ తో చిత్రీకరించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. మన జిల్లాకు చెందిన నూతన నటీనటులతో ఈ చిత్రం నిర్మించడం, మాకు ఎంతో ఆనందాన్ని ఇచ్చింది అన్నారు. భవిష్యత్తులో సత్య సలాది టాప్ డైరెక్టర్ అవ్వాలని, అలాగే హీరోగా నటి స్తున్న జెన్యూన్ స్టార్ లక్ష్మణ్ ఈ చిత్రంతో హ్యాట్రిక్ కొట్టాలని అన్నారు. హీరోయిన్ నుపూర్ ముకర్జీ మాట్లాడుతూ ఈ చిత్రం బ్లాక్ బస్టర్ అవ్వాలని అన్నారు. వారి తల్లి శ్రావణి ముఖర్జీ మాట్లాడుతూ మా అమ్మాయి హీరోయిన్గా తెలుగులో ఇది మొదటి చిత్రం అని ఈ చిత్రాన్ని ప్రేక్షకులు అందరూ ఆదరించాలని ఇక్కడ ప్రజలు,వాతావరణం చూస్తుంటే ఎంతో ఆనందంగా ఉందని డైరెక్టర్ సత్య వారికి జన్మంతా రుణపడి ఉంటామని కన్నీటి పర్వతమయ్యారు. డైరెక్టర్ సత్యసలాది మాట్లాడుతూ నా మొదటి చిత్రం వారేవా జతగాళ్ళు, రెండవ చిత్రం బెట్టింగ్ గ్యాంగ్ కేరాఫ్ కాకినాడ, మూడో చిత్రంగా ఇది గాలి బంగ్లా దర్శకత్వం వహిస్తున్నట్లు తెలిపారు. ఈ చిత్రానికి నిర్మాతలగా పిట్టా మణిరాజ్, గరగ వీరబాబు, కెమెరామెన్ నాకు అద్దాల వున్నారని, ఎంతో టాలెంట్ ఉన్న నటీనటులు మన జిల్లాలో ఉన్నారని వాళ్ళలో ఉన్న నైపుణ్యతను బయటికి తీసుకురావాలని మంచి నటులను చేయాలని ఆకాంక్షతో ఎక్కువ శాతం కొత్తవారికి అవకాశం ఇస్తున్నట్లు తెలిపారు. నా గత చిత్రాల్లాగే ఈ చిత్రాన్ని కూడా ఆదరించాలని, ఈ చిత్రం షూటింగ్ కి అడిగిన వెంటనే గాలి బంగ్లాకు అవకాశం కల్పించిన పెద్దలు ముప్పన వీర్రాజు, పేర్ని డి ఈశ్వరరావు, నా చిత్రానికి నా వెంటే ఉంటూ అన్ని సహాయ సహకారాలు అందిస్తున్న మా బాబాయ్ మామిడి ఈశ్వరరావు కు పాదాభివందనం చేస్తున్నా అన్నారు. ఈ చిత్రం లో అసిస్టెంట్ డైరెక్టర్ భారతి, మరియు ప్రధాన తారాగణం గా ఆలయ అర్చకులు (పంతులు) గా తోట ప్రసాద్,రాజావారుగా రాజుపూడి,అఘోరా గా నారా ప్రసాద్, ఇతర తారాగణంగా జూనియర్ ఎన్నార్ సతీష్ ,గిడుతూరి శ్రీనివాస్,సలాది మహేష్, పర్వీన్ షేక్, సురేష్ బాబు, భగవాన్,కర్రి బాబురావు, కర్రి ప్రభాకర్,ఎస్ సురేష్, భవాని, లక్ష్మి,అన్నవరం,సుంకర నాగరాజు,రాములు, గంగారాం, మూర్తి, రవి, అభిషేక్,పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే మేఘా రెడ్డి




ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్ 26 (నిజం చెపుతాం) జూబ్లీహిల్స్ బై ఎలక్షన్ లో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఎన్నికల ప్రచారానికి అనూహ్య స్పందన.హైదరాబాద్ జూబ్లీహిల్స్ బై ఎలక్షన్ ప్రచారంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి చేపట్టిన ఎన్నికల ప్రచారానికి అనూహ్య స్పందన లభిస్తుంది.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గుర్తు చేతి గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి నవీన్ యాదవ్ గారిని అఖండ మెజారిటీ గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహిస్తున్నారు.ఆదివారం ఎర్రగడ్డ బూత్ నెంబర్ 384శంకర్ లాల్ నగర్ లో ఎమ్మెల్యే మేఘారెడ్డి ఎన్నికల ప్రచారం చేపట్టారు.ప్రచారానికి వెళ్లిన ఎమ్మెల్యేను ఓటర్లు హక్కును చేర్చుకొని తమ ఓటు తప్పకుండా నవీన్ యాదవ్ కే ఓటు వేస్తామని భరోసానిస్తున్నారు.ఈ ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

నేరడిగొండ అక్టోబర్ 26 (నిజం ఈ రోజు ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండలానికి చెందిన ఏలేటి కమలపతి రెడ్డి కూతురి వివాహం నిర్మల్ లోని చంద్రశేఖర్ కన్వేషన్ హాల్ లో కొండాపూర్ లో జరిగిన వివాహానికి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ముఖ్య అతిథిగా హాజరై నూతన వదు వరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. వీరితో పాటు మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు ఉన్నారు.



# మొంథా తుఫాన్.. నేపథ్యంలో అధికారులకు హెచ్చరికలు జారీ

– మెంథా తుపాన్ హెచ్చరికల నేపథ్యంలో కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ




కాకినాడ, అక్టోబర్ 26 (నిజం ప్రతినిధి): బంగాళాఖాతంలో ఏర్పడిన మొంథా తుపాను కాకినాడ పరిసరాల్లో తీరాన్ని తాకే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో జిల్లా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని లోతట్టు ప్రాంతాల్లో ఉన్న వారిని ఇప్పటికే సురక్షిత ప్రాంతాలకు తరలించడం జరుగుతుందని సముద్రంలో వేటకు వెళ్లిన వారు వెంటనే తిరిగి రావాలని ఊరు ప్రయాణాలు ఉన్నవారు వాయిదా వేసుకుని ఇళ్ళ వద్దే ఉండాలని సూచించారు. ఎలాంటి విపత్కర పరిస్థితులు వచ్చినా సరే ఎదుర్కొనేందుకు యంత్రాంగాన్ని సిద్ధంగా ఎదుర్కొనేందుకుఉంచామని తెలిపారు.

# నిజామాబాద్ రాష్ట్ర స్థాయి మహిళా వుశు లీగ్ 2025 అర్బన్ ఎమ్మెల్యే అభినందించారు




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 26 (నిజం చెపుతాం):–నిజామాబాద్ జిల్లా రాష్ట్రస్థాయి మహిళ వుశు లీగ్ 2025 ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అభినందనలు...నిజామాబాద్ జిల్లా పులాంగ్ క్రాస్ రోడ్,టీటీడీ కల్యాణ మండపంలో 26వ అక్టోబర్ 2025న ఘనంగా నిర్వహించిన రాష్ట్ర స్థాయి మహిళా వుశు లీగ్ 2025 కార్యక్రమంలో ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ పాల్గొని క్రీడాకారులను అభినందించారు.ఈ పోటీలు సబ్–జూనియర్, జూనియర్ విభాగాల్లో మహిళా క్రీడాకారుల ప్రతిభను ప్రోత్సహించడమే లక్ష్యంగా ఏర్పాటు చేయబడ్డాయి.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ 2018లో ఖేలో ఇండియా కార్యక్రమాన్ని ప్రారంభించిన తర్వాతే అందరూ ఆటలవైపు మొగ్గు చూపుతున్నారని మరీ ముఖ్యంగా మహిళలు పెద్ద ఎత్తున ఈ ఆటల పోటీలలో పాల్గొడానికి ఆసక్తి కనబరుస్తున్నారని గుర్తు చేశారు.మహిళా క్రీడాకారుల పట్టుదల,కృషి,క్రీడా ప్రతిభ అద్భుతం.ఇలాంటి రాష్ట్ర స్థాయి పోటీలు యువతలో శారీరక,మానసిక,సామాజిక సామర్థ్యాలను పెంపొందిస్తాయి.భవిష్యత్తులో మరిన్ని విజయాలను సాధించాలని ఆశిస్తున్నా. క్రీడాకారులు,నిర్వాహకులు సమిష్టి కృషి వల్ల ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.ఈ లీగ్ తెలంగాణ యువతకు క్రీడా రంగంలో అవకాశాలు,ప్రేరణను అందించే వేదికగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## బిఆర్ఎస్ నాయకులు రాజ్ కుమార్ కూతురు పెళ్లిలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 26 నిజం చెపుతాం ఉప్పల్ నియోజకవర్గ%శీ% చిలుకానగర్ డివిజన్ బి ఆర్ ఎస్ నాయకులు కొంపల్లి రాజ్ కుమార్ కూతురు భవ్య సందీప్ ల వివాహ మహోత్సవానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కొంపల్లి రవీందర్ కొంపల్లి బాలరాజ్ గుడి మధుసూదన్ రెడ్డి జెల్లీ మోహన్ తదితరులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు

## గూగుల్ సెంటర్ 'క్రెడిట్ వార్'

పది రోజుల కిందట విశాఖపట్టణంలో గూగుల్ ఎ.ఐ డేటా సెంటర్ ప్రకటన, సంతకాలు జరిగినప్పటి నుంచి ఎ.పి లో అదో పెద్ద చర్చనీయాంశంగా మారింది. మరో విధంగా చూస్తే దేశంలో ప్రపంచంలో కూడా ఎ.ఐ డేటా సెంటర్ల గురించి, వాటి ప్రభావం గురించి విస్తారమైన చర్చ జరుగుతున్నది. ఇక ఎ.పి లో షరామామూలుగా టిడిపి, వైసిపి ల మధ్య డేటా సెంటర్ సాధన ఘనత ఎవరిదన్న రభస సాగుతున్నది. దీన్ని స్థాపించడం నిజంగా అసాధారణ స్థాయిలో చెప్పుకోదగిన విజయమా లేక రుద్దబడిందా అనేది మరో చర్చ. దీనివల్ల లాభం ఎంత? ముఖ్యంగా కొత్తగా వచ్చే ఉద్యోగాలెన్ని? అనేదానిపైనా రకరకాల వాదనలు. అసలు ఇది ఎవరిదన్న ప్రశ్న కూడా ముందుకొచ్చింది. వీటికి సమాధానాలు తెలుసుకోవడం అవసరమే గాక అనివార్యం కూడా అవుతున్నది. ఇందుకు సంబంధించి నేతల పోటాపోటీ ప్రకటనలు, ఆరోపణలు, ఆర్భాటాలు గాకుండా వాస్తవంగా గత ఆరేడేళ్లలో వాస్తవంగా జరిగిందేమిటో, ఇప్పుడు జరుగుతున్నదేమిటో చూద్దాం.గూగుల్ ఎ.ఐ డేటా సెంటర్ ఘనమైందా కాదా అనేది తర్వాత. అసలు ఎవరు తెచ్చారు? చంద్రబాబు నాయుడు హయాంలో 2019 జనవరిలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి, అదానీ గ్రూపునకూ మధ్య అవగాహన కుదిరింది. 70 వేల కోట్ల పెట్టుబడితో డేటా సెంటర్ రాబోతున్నట్టు జనవరి 9న దీనిపై చంద్రబాబు ట్వీట్ చేశారు. తదుపరి ఎన్నికల్లో ఓడిపోయారు. జగన్ ప్రభుత్వ హయాంలో కరోనా ముగింపు దశలో అదానీ గ్రూపు మళ్లీ చర్చలు మొదలుపెట్టింది. అదానీ తాడేపల్లిలో జగన్ అధికార నివాసంలో చర్చలు జరిపి వెళ్లారు. 2023 మే 23న అదానీ డేటా సెంటర్ ఒప్పందంపై సంతకాలు జరిగాయి. 'అదానీ బిగిన్స్ వర్క్' అని ఇంగ్లీషు వాణిజ్య పత్రికలు కూడా వార్తలు ప్రచురించాయి. ఆ రోజున శంకుస్థాపనకు అదానీ రాలేదు. ఆయన కుమారులైన జీతూ, గౌతం అదానీలు హాజరైనారు. రూ.21,844 కోట్ల పెట్టుబడితో సెంటర్ వస్తుందని 1800 మందికి ప్రత్యక్షంగా 32,000 మందికి పరోక్షంగా ఉద్యోగాలు లభిస్తాయని ప్రకటించి ఇందుకోసం 60.29 ఎకరాలు కేటాయించారు. చంద్రబాబు ప్రభుత్వం ఒప్పందంలో కొన్ని అంశాలను తాము మార్పు చేయించామన్నారు. జగన్ 2024లో ఓడిపోయారు. అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం 2024 డిసెంబర్ 5న గూగుల్‌తో అవగాహనా ఒప్పందం కుదుర్చుకుంది. అప్పటి నుంచి దానిపై ఐ.టి మంత్రి లోకేశ్ తరచూ చెబుతూ వచ్చారు. హైదరాబాద్‌కు గూగుల్ రావడానికి ఇంతకాలం పడితే ఎ.పి కి ఏడాదిలోనే వచ్చేసిందన్నారు. చంద్రబాబు మైక్రోసాఫ్ట్ తెస్తే, లోకేశ్ బాబు గూగుల్ తెచ్చాడన్నారు. అక్టోబర్ 15న ఢిల్లీలో 'భారత ఎ.ఐ శక్తి సమిట్' పేరిట జరిగిన ఈవెంట్‌లో సంతకాలు ప్రకటించారు. ఈ మొత్తం సందడిలో ఎక్కడా అదానీ పేరు వినిపించలేదు. కేంద్ర రాష్ట్ర నేతల సమక్షంలో జరిగిన ఒప్పందంలోనూ అదానీ కనిపించలేదు. కానీ గూగుల్ క్లౌడ్ సిఇవో గా వున్న థామస్ కురియన్ అదానీని ముందు కలిశారు. ఇంత పెద్ద ప్రాజెక్టులో భాగస్వామి అవుతున్నందుకు గర్వంగా వుందని అదానీ ట్వీట్ చేశారు. ప్రపంచ కుబేరుల జాబితాలు ప్రకటించే 'ఫోర్బ్స్' పత్రిక అదానీ గూగుల్‌తో కలసి దీన్ని స్థాపిస్తున్నట్టు వార్త ఇచ్చింది. 'రాయిటర్స్' కూడా అదే పేర్కొంది. మరి ప్రధాని మోడీగానీ చంద్రబాబు, లోకేశ్‌లు గానీ ఈ హడావుడిలో అదానీ పేరు ఎందుకు పక్కన పెట్టినట్టు? ఆఖరుకు సర్కారును బలపర్చే మీడియా కథనాల్లోనూ ఎక్కడా ఆ పేరే రాలేదే? ఇక్కడ తామే తెచ్చామని వాదించిన వైసిపి వారు కూడా అదానీ పేరు తీసుకురాలేదు. ఈ చర్చ వచ్చాకనే చిన్న వివరణతో సరిపెట్టడానికి ప్రయత్నించారు. అప్పటికీ అదానీ కేవలం కాంట్రాక్టరు మాత్రమేనన్నట్టు కొందరు అధికార ప్రతినిధులు చెప్పుకొచ్చారు. వైసిపి విషయానికి వస్తే ఏకంగా ఆ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ కేవలం అదానీ వల్లనే, ఆయన సింగపూర్ వెళ్లి సముద్ర గర్భంలో కేబుళ్లు వేసేందుకు ఏర్పాటు చేసినందువల్లనే ఈ డేటా సెంటర్ సాధ్యమైందని ప్రకటించారు. అదానీకి క్రెడిట్ ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నలు గుప్పించారు. విషయం ఏమంటే గూగుల్ అదానీ ఒప్పందం మోడీ చలవతో కుదిరితే రెండు ప్రాంతీయ పాలక పార్టీలు తలవంచాయన్నమాట. ఇందువల్ల ఆర్థిక క్రెడిట్ మొత్తం అదానీ ఖాతాకే జమ అవడం తథ్యం. గంగవరం, కృష్ణపట్టణంతో సహా ప్రతి చోటా అదానీ చొరబాటు చూస్తున్న ప్రజల స్పందనను తగ్గించేందుకే ఏలినవారు గూగుల్ ప్రచారానికే పరిమితమయ్యారన్నమాట.ఇక అశ్వమేధ యాగంలో రాజ్యాలు జయించినట్టు అందరితో పోటీ పడి మరీ గొప్ప శక్తియుక్తులతో దీన్ని తీసుకొచ్చామనేది టిడిపి నేతల హంగామా. తాము దీనికోసం ఎగబడలేదనీ, 22 వేల కోట్ల రాయితీలు ఇవ్వడానికి సిద్ధపడలేదని కర్ణాటక మంత్రి ప్రియాంక ఖర్గే అంటున్నారు. తమిళు డైన గూగుల్ సిఇవో సుందర్ పిచాయి భారత దేశాన్ని ఎంచుకున్నారని లోకేశ్ ముక్తాయించారు. ఎ.పి తో అదానీ అనుబంధం ఇందుకు కీలకమైందని స్పష్టంగా కనిపిస్తూనే వుంది. అదలా వుంచితే ఎ.ఐ డేటా సెంటర్ కేవలం వరమేనా? శాపం లక్షణాలు కూడా వున్నాయా? ఎన్‌డిటివి అదానీ గ్రూపు యాజమాన్యం (లోకి) తెచ్చుకున్న సంస్థ. ఈ విషయమై అక్టోబరు 16న ఎస్‌విబి భట్టాచార్య అనే నిపుణుడి వ్యాసం ప్రచురించింది. దాని శీర్షికలోనే దీంతో ముడిపడిన సమస్యలను సూచించింది, సాంకేతికంగా కలిగే లాభాలను చెబుతూనే పర్యావరణ పరంగా తలెత్తే సవాళ్లనూ చెప్పింది. అంతకు మించి సాంకేతిక రంగంలోనూ భారతదేశం స్వంతంగా ఎదగడానికి ఇది ఎలా ప్రతిబంధకాలు సృష్టించగలదో చెప్పింది. డేటా సేకరణ వల్ల దేశానికి రాజకీయ వాణిజ్య రంగాల్లో దేశ సార్వభౌమతాన్నికి ఆటంకాలు ఏర్పడతాయని స్పష్టం చేసింది (ఈ రచన వ్యక్తిగతమైనా నేటి మీడియా పరిస్థితుల దృష్ట్యా అదానీ గ్రూపు సంస్థలో ప్రచురించడమే ఒక సంకేతం.). సాంకేతికంగా దీనివల్ల భారత దేశానికి ఒరిగేదేమీ వుండదు. ఎందుకంటే ఇందులో సాంకేతిక పరిజ్ఞానం పంచుకోవడం, బదలాయింపు వంటి షరతులేమీ లేవు. పైగా మన వాణిజ్య డేటా మొత్తం వారి చేతుల్లోకి పోవడం వల్ల ఇక్కడ వ్యాపారాలకు నష్టం.

## ఆంజనేయులు మృతి దేహంతో
# ఏదుల గ్రామస్తుల ధర్నా





- ధర్నాకు మద్దతు తెలిపిన బిజెపి నాయకులు
- మృతుని కుటుంబానికి అండగా ఉంటామని బిజెపి నాయకుల హామీ
- జిల్లా అధ్యక్షులు డి. నారాయణ,జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ఆర్. లోకనాథ్ రెడ్డి

**ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్ 26 (నిజం చెపుతాం)**

పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా ఏదుల రిజర్వాయర్ సబ్ కాంట్రాక్టర్ శ్రీనివాస్ రెడ్డి దౌర్జన్యం.భారీ వాహనాలతో రైతు కొమ్ము ఆంజనేయులు పంట పొలం పూర్తిగా ధ్వంసం ఇదేమిటని ప్రశ్నించిన రైతుపై పోలీసులకు ఫిర్యాదు.పంట నష్టం జరిగి గుండె పగిలిన రైతుపై పోలీసు ఫిర్యాదుతో మనస్థాపానికి గురై పురుగుల మందు తాగే ఆత్మహత్యాయత్నం హాస్పిటల్లో మరణం.మృతదేహంతో ఏదుల గ్రామస్తుల ధర్నాకు బీజేపీ నాయకుల మద్దతు.ఏదుల మండలం లోని పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా ఏదుల రిజర్వాయర్ కాంట్రాక్టర్ ఎమ్ ఎన్ ఆర్ సంస్థఏదుల రిజర్వాయర్ నిర్మాణంలో రివిట్మెంట్ మరియు రోడ్డు నిర్మాణం పనులను ఏదుల గ్రామానికి చెందిన శ్రీనివాస్ రెడ్డి అనే సబ్ కాంట్రాక్టర్లకు పనులు అప్పగించడం జరిగిందిసబ్ కాంట్రాక్టర్ శ్రీనివాస్ రెడ్డి రివీట్ మెంట్ రోడ్డు నిర్మాణ పనుల్లో భాగంగా భారీ వాహనాలతో కొమ్ము ఆంజనేయులు అనే రైతు యొక్క పొలం గుండా నిత్యం భారీ వాహనాలు నడుపుతూ పంటను పూర్తిగా ధ్వంసం చేయగా ఇదేమిటని ప్రశ్నించిన రైతు కొమ్ము ఆంజనేయులుపై సబ్ కాంట్రాక్టర్ ప్రభుత్వ పనులు అడ్డుకుంటున్నాడని పోలీసులకు ఫిర్యాదు చేయడంతో మనస్థాపానికి గురైన కొమ్ము ఆంజనేయులు పురుగుల మందు తాగి ఆత్మహత్య ప్రయత్నం చేయడంతో హైదరాబాద్ తరలించి చికిత్స చేయించినా సదరు రైతు మరణించడం జరిగింది, ఈ విషయం ఏదుల మండల బీజేపీ అధ్యక్షులు రాము యాదవ్ ద్వారా తెలుసుకున్న జిల్లా అధ్యక్షులు డి. నారాయణ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ఆర్. లోకనాథ్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు కార్యదర్శి మనివర్ధన్ మండల అధ్యక్షునితో కలిసి పెద్ద ఎత్తున ఏదుల గ్రామస్తులు రోడ్డుపై బైఠాయించి మృతదేహంతో ధర్నా చేస్తుండటంతో వారికి మద్దతుగా ధర్నాలో పాల్గొని కొమ్ము ఆంజనేయులు మరణానికి కారణమైన సబ్ కాంట్రాక్టు శ్రీనివాస్ రెడ్డిని అరెస్టు చేసి వెంటనే రిమాండ్ చేయాలని మృతుడు కొమ్ము ఆంజనేయులుకు 50 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ జిల్లా ఎస్పీ గౌరవ రావుల గిరిధర్ ఐపిఎస్ తో జిల్లా అధ్యక్షులు మరియు జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ మాట్లాడుతూ రైతు మృతికి కారణమైన శ్రీనివాస్ రెడ్డిని రిమాండ్ చేయకపోతే మృతదేహంతో శ్రీనివాస్ రెడ్డి ఇల్లు ముట్టడిస్తామని తెలియజేయగా గౌరవ ఎస్పీ శ్రీనివాస్ రెడ్డి ప్రస్తుతం కస్టడీలో గోపాల్పేట పోలీస్ స్టేషన్లో ఉన్నాడని పోలీసు ఫార్మాలిటీస్ పూర్తి చేసిన తర్వాత తప్పకుండా రిమాండ్ చేస్తామని ఎస్పీ హామీ ఇవ్వడం జరిగింది. ఎమ్మెన్నార్ కంపెనీ ప్రతినిధులు 10 లక్షలు చెల్లించడానికి ఒప్పుకోవడం జరిగింది. అలాగే సబ్ కాంట్రాక్టర్ శ్రీనివాస్ రెడ్డిని యధా విధంగా రిమాండ్ కు తరలిస్తామని ఎస్పీ హామీతో ధర్నా విరమించుకొని దహన కార్యక్రమాలు నిర్వహించాలని గ్రామస్తులకు కుల సంఘాలు ప్రజాసంఘాలకు నచ్చజెప్పడం జరిగింది.కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు డి. నారాయణ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ రాకాసి లోకనాథ్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు జిల్లా కార్యదర్శి మనివర్ధన్ సాగర్ ఎస్సి మోర్చా మాజీ జిల్లా అధ్యక్షులు లాగ పోగు కుమార్ ఈదుల మండల అధ్యక్షులు రాము యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కాపు సంఘం సభ్యులతో ఆత్మీయ సమావేశం..

**- పాల్గొన్న మంత్రులు పొన్నం ప్రభాకర్ గౌడ్ ,గడ్డం వివేక్ , వి హనుమంత రావులు.**

శేరిలింగంపల్లి, అక్టోబర్ 26 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా కొండాపూర్ లోని మినర్వ హోటల్లో ఆదివారం కాపు సంఘం సభ్యులతో ఆత్మీయ సమావేశం ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మిరియాల రాఘవరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రులు పొన్నం ప్రభాకర్, గడ్డం వివేక్ వెంకటస్వామి , మాజీ రాజ్యసభ సభ్యుడు హనుమంతరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ. కష్టపడే వ్యక్తి, ప్రజలకు సేవ చేసే నవీన్ యాదవ్ ను గెలిపించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు పెద్దపీట వేస్తుందని, కాపు సోదరులకు తమ సహకారం ఎప్పుడూ ఉంటుందన్నారు. వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని, పార్టీలో కష్టపడి పనిచేసే వారికి సముచిత స్థానం కల్పిస్తారని . విద్యార్థి నాయకుల నుండి మేము ఈ స్థాయికి ఎదిగామని అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని .కష్టపడి పని చేస్తే గుర్తింపు ఉంటుందని అన్నారు. కాపు సంఘం నాయకులు మిరియాల రాఘవరావు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని





రాబోయే కార్పొరేటర్ ఎన్నికలలో ప్రత్యేకంగా స్థానాలు కల్పించాలని అడిగారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి కార్పొరేషన్ ఏర్పాటు చేసే విధంగా ప్రయత్నం చేస్తామని కార్పొరేటర్ ఎన్నికలలో ఆకాశం కల్పిస్తామని మంత్రి అన్నారు. మంత్రి వెంకటస్వామి మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాలకు సముచిత స్థానం కల్పిస్తుందని, బడుగు బలహీన వర్గాల కోసం పనిచేసే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బడుగు బలహీన వర్గాల కోసం సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. జూబ్లీ సూపర్ ఎన్నికల కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవును గెలిపించాలని కోరారు. కాపు సంఘ రాష్ట్ర అధ్యక్షుడు మిర్యాల రాఘవరావు మాట్లాడుతూ. అందరం కలిసికట్టుగా నవీన్ యాదవును గెలిపించుకుంటామని పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో ఏడు డివిజన్లో కాపులు ఉన్నారని అందర్నీ కలుపుకుంటూ పార్టీ జెండాను ఎగురవేస్తామన్నారు. కార్యక్రమంలో యువ నాయకుడు మిరియాలప్రితం, పార్టీ సీనియర్ నాయకులు గాలి అనిల్, శ్రీరామ్, రమేష్ నాయుడు, శ్యామ్, కొండాపూర్ కాపు సంఘం అధ్యక్షులు కత్తుల శివకుమార్ కాపు సంఘం సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

## పై హెల్త్ క్యాన్సర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ప్లే ఫర్ పింక్..

**- క్యాన్సర్ రోగుల కోసం హీలింగ్ ఆర్బిట్ అనే వర్చువల్ కమ్యూనిటీ ప్రారంభం..**

శేరిలింగంపల్లి, అక్టోబర్ 26 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – నగరంలోని పై హెల్త్ క్యాన్సర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఆదివారం కొండాపూర్‌లోని ఎ జోన్‌లో ప్లే ఫర్ పింక్ అనే పేరుతో వినూత్నమైన బ్యాడ్మింటన్ టోర్నీ నిర్వహించారు. ఆస్పత్రి ఆధ్వర్యంలో మొత్తం 10వేల మందికి క్యాన్సర్ పరీక్షలు చేయాలని ఈ ఏడాది ఆరంభంలో నిర్ణయించుకోగా, ఇప్పటికి 2వేల పరీక్షలు పూర్తయ్యాయి. ఇందులో ప్రధానంగా మహిళలకు రొమ్ముక్యాన్సర్ పరీక్షలు చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని, క్యాన్సర్‌పై అవగాహన పెంచేందుకు ప్లే ఫర్ పింక్ అనే పేరుతో ఈ బ్యాడ్మింటన్ టోర్నీ నిర్వహించారు. దీంతోపాటు క్యాన్సర్ రోగులు, వారి బంధువుల కోసం హీలింగ్ ఆర్బిట్ అనే వర్చువల్ కమ్యూనిటీని కూడా ప్రారంభించారు. క్యాన్సర్ రోగులకు తగిన మద్దతు లభించడం లేదు. వారికి చికిత్స గురించిన అనుమానాలున్నా, ఆర్థిక సమస్యలున్నా, లేదా భావోద్వేగపరంగా ఏమైనా మానసిక ఇబ్బందులున్నా వాటి గురించి సరిగా చెప్పేవారే ఉండట్లేదు. అందుకే హీలింగ్ ఆర్బిట్ అనేది వారందరికీ ఉమ్మడిగా ఉండే వర్చువల్ కమ్యూనిటీ. ఇది ఎంతగానో ఉపయోపడుతుంది. ఇందులో క్యాన్సర్ రోగులు, వారి బంధువులు ఎవరైనా చేరొచ్చు. వారి వారి అభిప్రాయాలు, అనుభవాలు పంచుకోవచ్చు. చికిత్స పరంగా గానీ, మానసిక పరంగా గానీ ఏమున్నా ఇందులో ఒకరితో ఒకరు చెప్పుకోవచ్చు. ఎవరికైనా ఏమైనా సాయం కావాలని ఇందులో అడిగినా అది అందించే ప్రయత్నం ఆస్పత్రి తరఫు నుంచి చేస్తారు. నాలుగు 'సి'ల ఆధారంగా క్యాన్సర్‌పై అవగాహన పెంచే కార్యక్రమాలు చేపట్టాలని ఆస్పత్రి వర్గాలు భావిస్తున్నాయి. అవి.. క్లినీషియన్స్, కాలేజెస్, కార్పొరేట్, కమ్యూనిటీ. ఈ నాలుగు వర్గాలు సమాజంలోని నాలుగు ప్రధాన రంగాలకు ప్రాతినిధ్యం వహిస్తాయి కాబట్టి, వీళ్ల ద్వారా సమాజం నలుమూలలకు చేరుకుని అందరికీ క్యాన్సర్‌పై అవగాహన కల్పించాలని నిర్ణయించారు. అందుకోసం ప్లే ఫర్ పింక్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఈ నాలుగు రంగాల ప్రముఖులనే ఎంచుకున్నారు. క్లినీషియన్స్ తరఫున పై హెల్త్ క్యాన్సర్ ఆస్పత్రి సర్జికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ ఎస్. రఘురామిరెడ్డి, కాలేజెస్ తరఫున ప్రజ్ఞ డిగ్రీ, పీజీ కాలేజ్ ప్రిన్సిపాల్ వెంకటేశ్ చారి, కార్పొరేట్ తరఫున స్మార్ట్ ఐఎంఎస్ ఇంక్. హెచ్‌ఆర్ విభాగం వైస్ ప్రెసిడెంట్ చైతన్య కాంతి, కమ్యూనిటీ తరఫున అమీన్పూర్ మండల్ పద్మసాలి సంక్షేమసంఘం ప్రధాన కార్యదర్శి చెన్నమోహన్ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ప్లే ఫర్ పింక్ ప్రధాన ఉద్దేశమిదీ..క్యాన్సర్ చికిత్సలను అందరికీ అందుబాటులో ఉండేలా, వీలైనంత తక్కువ ఖర్చుతో అందించేలా, అంతర్జాతీయ స్థాయి చికిత్స ప్రమాణాలు పాటించేలా చేసే ఉద్దేశంతో, దాని గురించి అందరికీ తెలియజేయాలన్న ఉద్దేశంతో ఈ కార్యక్రమం ఏర్పాటుచేశారు. పై హెల్త్ ఆస్పత్రిలో క్యాన్సర్ చికిత్సలకు సాక్ష్యాల ఆధారిత ప్రోటోకాల్స్, అత్యాధునిక టెక్నాలజీలు, రోగి ఆధారిత విధానాలు పాటిస్తున్నారు. అనుభవజ్ఞులు, నిపుణులైన ఆంకాలజిస్టులు, అత్యాధునిక సదుపాయాలు, నాణ్యమైన ఫలితాలపై దృష్టితో ప్రతి ఒక్క రోగికీ అందుబాటులోనే అంతర్జాతీయ స్థాయి క్యాన్సర్ చికిత్సలను అందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న క్రీడాకారులు, భాగస్వాములు, అతిథులు అందరికీ కృతజ్ఞతలు. ప్లే ఫర్ పింక్ అనేది కేవలం ఒక క్రీడా టోర్నమెంటు మాత్రమే కాదని, క్యాన్సర్‌పై అవగాహనకు ఇదొక వేదిక అని తెలియజేసిన ప్రతి ఒక్కరికీ పై హెల్త్ క్యాన్సర్ ఆస్పత్రి తరఫున ధన్యవాదాలు తెలిపారు.








## నటి దివ్య సురేశ్‌పై హిట్ అండ్ రన్ కేసు

కన్నడ నటి, బిగ్‌బాస్ ఫేమ్ దివ్య సురేశ్‌పై బెంగళూరు పోలీసులు హిట్ అండ్ రన్ కేసు నమోదు చేశారు. అర్ధరాత్రి సమయంలో ఆమె ప్రయాణిస్తున్న కారు ఓ బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఓ యువతి తీవ్రంగా గాయపడగా, కారు ఆపకుండానే ఆమె అక్కడి నుంచి వెళ్లిపోయినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్నారు.వివరాల్లోకి వెళ్తే.. ఈ నెల 4వ తేదీ అర్ధరాత్రి 1.30 గంటల సమయంలో బెంగళూరులోని బ్యాటరాయనపుర ఎంఎం రోడ్డులో ఈ ఘటన జరిగింది. కిరణ్ అనే యువకుడు తన స్నేహితులైన అనుషా, అనితలతో కలిసి బైక్‌పై ఆసుపత్రికి వెళ్తున్నాడు. మార్గమధ్యంలో కుక్కలు మొరగడంతో భయపడిన కిరణ్ బైక్‌ను కొద్దిగా పక్కకు తిప్పాడు. అదే సమయంలో వెనుక నుంచి వేగంగా వచ్చిన దివ్య సురేశ్ కారు వారి బైక్‌ను ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో బైక్‌పై ఉన్న ముగ్గురూ కిందపడిపోయారు. అనిత అనే యువతి మోకాలికి ఫ్రాక్చర్ కాగా, కిరణ్, అనుషాలకు స్వల్ప గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే దివ్య సురేశ్ కారు ఆపకుండా అక్కడి నుంచి వెళ్లిపోయారని బాధితులు ఆరోపించారు. దీనిపై ఈ నెల 7న బాధితుడు కిరణ్ బ్యాటరాయనపుర పోలీసులకు ఫిర్యాదు చేశాడు.



## ఓటీటీలోకి వచ్చేసిన 46 అవార్డుల సినిమా

విజయ రామరాజు ప్రధాన పాత్రలో నటించిన స్పోర్ట్స్ డ్రామా ‘అర్జున్ చక్రవర్తి’ థియేటర్లలో విజయం సాధించిన తర్వాత ఇప్పుడు ఓటీటీ ప్రేక్షకులను పలకరించేందుకు సిద్ధమైంది. ఈ చిత్రం నేటి నుంచి ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ అవుతోంది. ఈ విషయాన్ని చిత్రబృందం ట్విట్టర్ ద్వారా ఒక ప్రత్యేక పోస్టర్‌ను విడుదల చేసి అధికారికంగా ప్రకటించింది.విక్రాంత్ రుద్ర దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని శ్రీని గుబ్బల నిర్మించారు. కబడ్డీ నేపథ్యంలో తెరకెక్కిన ఈ సినిమా, ఆగస్టు 29న థియేటర్లలో విడుదలై ప్రేక్షకులు, విమర్శకుల నుంచి మంచి ప్రశంసలు అందుకుంది. భావోద్వేగాలు, ప్రేమకథ వంటి అంశాలను జోడించి రూపొందించడంతో అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకుంది. ముఖ్యంగా, ఈ చిత్రం అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొంది, ఏకంగా 46 ఫిలిం అవార్డులను కైవసం చేసుకోవడం విశేషం.థియేటర్లలో మంచి విజయాన్ని నమోదు చేసుకున్న ఈ సినిమా ఇప్పుడు డిజిటల్ మాధ్యమంలోకి అడుగుపెట్టడంతో, థియేటర్లలో చూడలేకపోయిన సినీ ప్రియులు ఇంట్లోనే చూసే అవకాశం లభించింది. కుటుంబంతో కలిసి ఈ వారాంతంలో చూడటానికి ‘అర్జున్ చక్రవర్తి’ ఒక మంచి ఆప్షన్‌గా నిలుస్తుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## బాహుబలి’ రీ రిలీజ్.. సరికొత్త ట్రైలర్ వచ్చేసింది



ప్రముఖ దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి సృష్టించిన దృశ్య కావ్యం ‘బాహుబలి’ మరోసారి వెండితెరపై మాయ చేసేందుకు సిద్ధమైంది. సినిమా విడుదలై పదేళ్లు కావొస్తున్న సందర్భంగా రెండు భాగాలను కలిపి ‘బాహుబలి: ది ఎపిక్’ పేరుతో ఒకే చిత్రంగా ఈ నెల 31న రీ రిలీజ్ చేయనున్నారు. ఈ నేపథ్యంలో చిత్ర బృందం తాజాగా సరికొత్త ట్రైలర్‌ను విడుదల చేసింది. ఇది సినిమాపై అంచనాలను మరింత పెంచుతోంది.ఈసారి కేవలం పాత సినిమాను మళ్లీ ప్రదర్శించడమే కాకుండా, ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని అందించేందుకు సాంకేతికంగా ఎన్నో మార్పులు చేశారు. అత్యాధునిక ప్రీమియం ఫార్మాట్లయిన ఐమాక్స్, 4డీఎక్స్, డాల్బీ సినిమాలలో ఈ చిత్రాన్ని విడుదల చేయనున్నారు. రీమాస్టర్ చేసిన పిక్చర్, అద్భుతమైన సౌండ్ క్వాలిటీతో ‘బాహుబలి’ ప్రపంచాన్ని మునుపెన్నడూ చూడని విధంగా బిగ్ స్క్రీన్‌పై ఆస్వాదించే అవకాశం కలగనుంది.రెండు భాగాలను కలిపి రూపొందించిన ఈ సింగిల్ వెర్షన్ నిడివి 3 గంటల 44 నిమిషాలుగా ఖరారు చేశారు. ఇప్పటికే ఈ వెర్షన్ సెన్సార్ కార్యక్రమాలను కూడా పూర్తి చేసుకుంది. ఒక దశాబ్దం తర్వాత తమ అభిమాన సినిమాను ఐమాక్స్ వంటి ఆధునిక సాంకేతిక ఫార్మాట్‌లో చూసేందుకు సినీ ప్రియులు, ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## తల్లి శ్రీదేవి కోసం రాసిన కవితను చదివి వినిపించిన జాన్వీ కపూర్



దివంగత నటి, అతిలోక సుందరి శ్రీదేవిని గుర్తుచేసుకుని ఆమె కుమార్తె, బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. తన తల్లిపై ప్రేమతో స్వయంగా రాసుకున్న ఒక కవితను ఓ టాక్ షోలో చదివి వినిపించి అందరినీ కదిలించారు. ఈ సంఘటనతో ఆమె తన తల్లిని ఎంతగా మిస్ అవుతున్నారో మరోసారి స్పష్టమైంది.నటులు ట్వింకిల్ ఖన్నా, కాజోల్ హోస్ట్‌లుగా వ్యవహరిస్తున్న “టూ మచ్ విత్ కాజోల్ అండ్ ట్వింకిల్” అనే కార్యక్రమానికి జాన్వీ కపూర్, కరణ్ జోహార్‌తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా తన తల్లిని ఉద్దేశించి రాసిన కవితను ఆమె చదివారు.”బచీ థీ ఫిర్ అచానక్ ఏక్ దిన్ వో హఖ్ ఖో దియా, జో లాడ్ మాంగ్తీ థీ ఉస్సే ముహ్ మోడ్ లియా, అప్నీ ఆవాజ్ ఖో కే అప్నీ మా కీ ఆవాజ్ మే బాత్ కర్తీ హూ, ఇసీ జరియే మే ఉన్కే పాస్ భీ రఖ్తీ హూ,” అంటూ ఆమె కవితను వినిపించారు. (నేనొక చిన్నపిల్లని, కానీ అకస్మాత్తుగా ఆ హక్కును కోల్పోయాను



## దీపికా పదుకొణె ట్వీట్ వెనుక అసలు వాస్తవం ఇదే

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, సంచలన దర్శకుడు సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్‌లో వస్తున్న ‘స్పిరిట్’ సినిమా నుంచి వచ్చిన ఆడియో టీజర్ సోషల్ మీడియాలో ప్రకంపనలు సృష్టిస్తోంది. అయితే, ఈ హడావుడి మధ్యలో బాలీవుడ్ నటి దీపికా పదుకొణె పేరుతో వచ్చిన ఒక ఫేక్ ట్వీట్ తీవ్ర గందరగోళానికి దారితీసింది. ప్రభాస్ పుట్టినరోజు కానుకగా మేకర్స్ టీజర్ విడుదల చేయగా, కొందరు ఆకతాయిలు ఈ ఫేక్ పోస్ట్‌తో తప్పుడు ప్రచారం మొదలుపెట్టారు.వివరాల్లోకి వెళితే, దీపికా పదుకొణె పేరుతో ఉన్న ఒక నకిలీ ఎక్స్ ఖాతా నుంచి, “‘స్పిరిట్’ వీడియో అద్భుతంగా ఉంది... కానీ నేను బాధగా ఉన్నాను సందీప్ రెడ్డి. ప్రభాస్ సర్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు” అంటూ ఒక పోస్ట్ ప్రత్యక్షమైంది. ఈ ట్వీట్ క్షణాల్లో వైరల్ కావడంతో, చాలామంది నిజంగా దీపికే పోస్ట్ చేశారని భావించారు.వాస్తవానికి ఈ సినిమాలో హీరోయిన్‌గా మొదట దీపికా పదుకొణెను సంప్రదించారు. అయితే, ఆమె అధిక పారితోషికం, లాభాల్లో వాటా, పరిమిత పని గంటలు వంటి డిమాండ్లు పెట్టడంతో ఆమెను ప్రాజెక్ట్ నుంచి తప్పించి‘యానిమల్’ ఫేమ్ తృప్తి డిమ్రిని హీరోయిన్‌గా తీసుకున్నారని అప్పట్లో వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలోనే, ఆమెను సినిమా నుంచి తొలగించినందుకు బాధపడుతున్నట్లు ఉన్న ఈ ఫేక్ ట్వీట్‌ను చాలామంది నమ్మేశారు. ఇక ప్రభాస్ పుట్టినరోజు సందర్భంగా దర్శకుడు సందీప్ రెడ్డి వంగా ‘స్పిరిట్’ నుంచి ‘సౌండ్–స్టోరీ’